# సూర్య
దినపత్రిక
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 23 | నవంబర్ | 2024 | పేజీలు : 19




## శ్రీ భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న ఐజి అరోమాసింగ్ ఠాకూర్



2 లో



# ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ వాజేడు

మావోయిస్టులకు సహకరించడం లేదనే..

## ఆదివాసీల హత్యలు

అమాయకులైన ఇద్దరు ఆదివాసీ యువకులకు ఇన్ఫార్మర్ ముద్ర వేసి హత్య చేయడం దుర్మార్గం

తెలంగాణాలో కోల్పోయిన ఉనికి కోసమే

జిల్లా ఎస్పి డా. శబరిష్



ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య): తమకు సహకరించడం లేదని అక్కసుతోనే మావోయిస్టులు అమాయకులైన ఇద్దరు ఆదివాసులను ఇన్ ఫార్మర్ల నెపంతో హత్య చేయడం ఆదివాసీల హక్కులను కాలరాయడ మేనని జిల్లా ఎస్పీ మిగతా 3లో..

ఇన్ ఫార్మర్ నెపంతో

విచక్షణారహితంగా

ఇద్దరిని నరికి చంపిన

మావోయిస్టులు

పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఘటన



వాజేడు, నవంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో మావోయిస్టులు రెచ్చిపోయారు. పంచాయతీ సెక్రెటరీ ఇక రమేష్ (35), అతని సోదరుడు అర్జున్‌ను (33) విచక్షణారహితంగా నరికి చంపారు. అనంతరం సంఘటన స్థలంలో మిగతా 2లో..



6 లో

పోలీసులకు సవాల్ విసిరిన

## మావోలు...?

పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలోనే ఇద్దరి హత్య

ఆయుధాలు ఉన్నా గొడ్డలితో నరికి తమ ఉనికిని చాటిన మావోలు

ఇంటెలిజెన్స్ వైఫల్యమా.. పోలీసుల నిర్లక్ష్యమా..!

దరఖాస్తులను తిరస్కరించడంపై

## ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు

వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి



7 లో



## నూతన విద్యా విధానానికి ప్రభుత్వం శ్రీకారం

విద్యా వ్యవస్థ బలోపేతానికే జిల్లా ల్లో కమిషన్ చర్చ వేదికలు

రెండు నెలల్లో ఇప్పటి వరకు 70 చర్చ వేదికల నిర్వాహణ

భూపాలపల్లి ములుగు జిల్లాలు కొంత వెనుకబడి ఉన్నాయి

గత ప్రభుత్వ పాలసీల వల్లే ఈ పరిస్థితి

ప్రభుత్వ పాఠశాలలకు ప్రాణం పోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి

5 లో

వేధింపులకు గురౌవుతున్న మహిళలు మౌనం వీడి

## షీటీంకు ఫిర్యాదు చేయండి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

2 లో




భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
వెంకటాపురం - వాజేడు ఏరియా కమిటీ
తేది: 21-
పత్రికా ప్రకటన

# ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ వాజేడు

మొదటి పేజీ తరువాయి..

ఇన్ ఫార్మర్ గా వ్యవహరిస్తున్నారని షికారు, చాపల వేట, పశువుల కాపరిగా వచ్చి తమ స్థావరాలను కనుగొని పోలీసులకు సమాచారం ఇస్తున్నట్లు ఏరియా కార్యదర్శి శాంత పేరుతో లేఖను వదిలారు. ఈ దుశ్చర్య జరగడంతో ములుగు జిల్లాలో మావోయిస్టు లేరని ఇన్ని రోజులు ప్రశాంతంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారి ఉలిక్కిపడింది. ఈ సంఘటన ప్రదేశం పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంగా ఉండడం గమనార్హం. మండలంలో కొన్ని సంవత్సరాల నుంచి మావోల అలజడి లేదని పోలీసులు చెప్పినప్పటికీ ఇలాంటి ఘటన జరగడం ములుగు జిల్లాలోని హాట్ టాపిక్ అయింది.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ రమేష్ బాబు



నెల్లికుదురు నవంబర్ 22మేజర్ న్యూస్(సూర్య): రోజురోజుకు పెరిగిపోతున్న అక్రమ వ్యాపారాలను దృష్టిలో పెట్టుకొనివాటి నివారణకు శుక్రవారం మండల కేంద్రంలో ఎస్సై రమేష్ బాబు వాహనాల తనిఖీ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూనిషేధిత వ్యాపారాలు పిడిఎస్ బియ్యం, గంజాయి ,నల్ల బెల్లంవంటి వ్యాపారాలను ప్రోత్సహించకుండా అరికట్టేప్రయత్నంలో భాగమే వాహనాలతనిఖీ అని అన్నారు.యువతఎక్కువగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని,డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ చేయడం జరుగుతుందని,మైనర్ పిల్లలకువెహికల్స్ ఇవ్వకూడదని సూచించారు.యువతఎక్కువగా మత్తుపదార్థాలకు బానిసలవుతున్నారని, వారిపైతల్లిదండ్రులు ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులుఉన్నారు.

## కానిస్టేబుల్ కు పదోన్నతి: సీఐ సన్మానం



నర్సంపేట, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:పట్టణ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న గుడికందుల కుమారస్వామికి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి రాగా సీఐ రమణమూర్తి ఎస్సై అరుణ్ గౌడ్ శాలువా కప్పి సన్మానించి,అభినందించారు.

## మధ్యాహ్న భోజనం పథకంను పకడ్బందీగా అమలు చేయాలి

### పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా నిరంతరం పర్యవేక్షించాలి

### కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ అర్బన్, నవంబర్ 22 ,మేజర్ న్యూస్ సూర్య:మధ్యాహ్న భోజనం పథకమును పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్న భోజన పథకంపై తీసుకోవలసిన జాగ్రత్త ల పై జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓ లు స్కూల్ కాంప్లెక్స్ హెడమాస్టర్లు , సంక్షేమ పాఠశాలల ప్రిన్సిపాల్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా వంట పాత్రలను పరిశుభ్రం ఉంచాలని, కూరగాయల శుభ్రత తప్పని సరిగా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాజా కూరగాయలనే వాడాలని, వంట వండే ప్రదేశము అలాగే విద్యార్థులకు వడ్డించేటువంటి ప్రదేశం కూడా శుభ్రంగా ఉంచాలన్నారు. అన్ని స్కూల్ లలో పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందించే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎంఈవోలు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, మధ్యాహ్న భోజన పర్యవేక్షణకు కమిటీలను రూపొందించుకొని వెంటనే అమలు పరచాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలను పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే రెసిడెన్షియల్ పద్ధతిలో నడుస్తున్న పాఠశాలలన్నీ కూడా అన్ని పూటలా విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో శుచి, శుభ్రత పాటించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.బియ్యం, పప్పు దినుసులు, కూరగాయల నిల్వ ఉంచే విధానం తెలియజేయాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ నర్మెట్ట మండల కేంద్రం లోని తెలంగాణ రాష్ట్ర బాలికల మోడల్ హై స్కూల్ ను సందర్శించి భోజన పథకాన్ని పరిశీలించారు. ఆహార పరిశుభ్రతలో ఉన్నతాధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అదనపు కలెక్టరు వెంట తాసిల్దార్ ఎంపీడీవో ఎంఈఓ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న ఐజి అరోమాసింగ్ ఠాకూర్



హనుమకొండ , నవంబర్ 22, మేజర్ న్యూస్ సూర్యో, వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ ఐజి అరోమాసింగ్ ఠాకూర్ కుటంబ సమేతంగా సందర్శించి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరంఐజి అరోమా సింగ్ ఠాకూర్ కుటుంబ సభ్యులకు అర్చకులు, వేద పండితులు మాదాశీర్వచనం నిర్వహించి ప్రసాదం అందచేశారు. దేవాలయ సహాయ కమిషనర్ , కార్యనిర్వహణాధికారి శేషు భారతి అమ్మ వారి శేష వస్త్రాలు , అమ్మ వారి చిత్ర పటాన్ని అందచేశారు. కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వేధింపులకు గురౌవుతున్న మహిళలు మౌనం వీడి

## షీటీంకు ఫిర్యాదు చేయండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 22 ,మేజర్ న్యూస్ సూర్య: మహిళలు ఎక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతుంటే మౌనం పాటించకుండా ధైర్యంగా షీ టీంకు ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మహిళలు, విద్యార్థినీలకు పిలుపునిచ్చారు. వివిధ ప్రదేశాల్లో మహిళలు ఏవిధమైన లైంగిక వేధింపులకు గురౌవుతున్నారు, తక్షణమే సదరు బాధిత మహిళలు స్పందించాల్సిన తీరుపై మహిళలకు అవగాహన కల్పించేందుకుగాను తెలంగాణ మహిళ రక్షణ విభాగం నూతనంగా రూపొందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహిళలు బాలికల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలపై లైంగిక దాడులకు పాల్పడిన వారి పట్ల కూడా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రధానంగా మహిళలు, బాలికలు,అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచు కోవద్దని తెలిపారు. ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం ఉండాలని, మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న, అలాగే ర్యాగింగ్ ముగుగులో విద్యార్థునులు సైతం వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విద్యార్థినిలు , బాలికలు మౌనంతో ఉండిపోకుండా , ధైర్యంగా స్థానిక షీ టీం బృందాన్ని సంప్రదించాలని, మహిళల భద్రత కోసమే షీ టీం లేదా డయల్ 100 సమాచారం ఇవ్వాలిందిగా పోలీస్ కమిషనర్ మహిళలకు పిలుపునిచ్చారు.కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి, వరంగల్ షీ టీం ఇన్స్పెక్టర్ సుజాతతో పాటు షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీకి ఎంపికైన ఎలుకుర్తి విద్యార్థి




గీసుగొండ నవంబర్22 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని ఎలుకుర్తి హవేలీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు బి.సతీష్ చంద్ర తెలిపారు.పాఠశాలకు చెందిన ఏ.యశ్వంత్ ఈనెల23వ తేదీన నుండి24 వరకు మెదక్ జిల్లాలోని ముసాయిపేటలో జరిగే తొమ్మిదవ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.ఈ సందర్భంగా పోటీలకు ఎంపికైన విద్యార్థిని అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ రమ,ఫిజికల్ డైరెక్టర్ బి. కిషన్,శంకర్, కిరణ్మయి, శ్రీనివాస్ ,రమేష్ ,విజయలక్ష్మి, సాంబయ్య, కిషోర్,ఎలిశమ్మ,విద్యార్థిని అభినందించారు

## దామరకుంట యాదవ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



కాటారం, నవంబర్ 22, మేజర్ సూర్య న్యూస్: అఖిలభారత యాదవ మహాసభ కాటారం డివిజన్ అడక్ కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండలంలోని దామరకుంట గ్రామ యాదవ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ముద్దం రాజ్ కుమార్ యాదవ్, గౌరవ అధ్యక్షులుగా మొగిలి లచ్చయ్య, ఉపాధ్యక్షులుగా సిద్ది చిన్నగట్టయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ముద్దం రమేష్ యాదవ్, కోశాధికారిగా సిద్ధి పెద్ద గట్టయ్య యాదవ్, సహాయ కార్యదర్శిగా బోయిని సమ్మయ్య యాదవ్, ప్రచార కార్యదర్శిగా ఈరవేణి ఓదన్న యాదవులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం చంద్రయ్య యాదవ్, అభినేని ఐలయ్య యాదవ్, గడవేని దేవేందర్ యాదవ్, తోట్ల శ్రీశైలం యాదవ్, సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ పీటర్స్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు**

**అభినందించిన పాఠశాల డైరెక్టర్ : జానీ థామస్**



భూపాలపల్లి రూరల్, నవంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య :జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక సెయింట్ పీటర్ పాఠశాలలో శుక్రవారం కరెస్పాండంట్ జోసెఫ్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ జానీ థామస్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భ ముగా విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కాగా విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనల గురించి వారికి వివరించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ జానీ థామస్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రాజేష్, మల్లికార్జున్, భూపాల్, బీనా, రసూల్, జితిన్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు సహకరించడం లేదనే..

# ఆదివాసీల హత్యలు

**అమాయకులైన ఇద్దరు ఆదివాసీ యువకులకు ఇన్ఫార్మర్ ముద్ర వేసి హత్య చేయడం దుర్మార్గం**

**తెలంగాణాలో కోల్పోయిన ఉనికి కోసమే మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న మావోయిస్టులు**

**జిల్లా ఎస్పి డా. శబరిష్**

మొదటి పేజీ తరువాయి..

శబరిష్ అన్నారు. ఇన్ ఫార్మర్ల పేరుతో ఇద్దరు ఆదివాసులను మావోయిస్టు హత్య చేయడం పట్ల జిల్లా ఎస్పీ శబరిష్ స్పందించారు. సిపిఐ మావోయిస్టులు ఇంకా కాలం చెల్లిన సిద్ధాంతలతో తెలంగాణలో తాము కోల్పోయిన ఉనికిని చాటుకోవడానికి గత కొద్ది కాలం నుండి ఛత్తీస్ గడ్ మరియు ములుగు జిల్లా సరిహద్దుగా ఉన్నటువంటి కర్రే గుట్ట అటవీ ప్రాంతాన్ని గెరిల్లా బేస్ గా మార్చే ప్రయత్నంలో భాగంగానే వరుస అఘాయిత్యాలకూ పాల్పడుతు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ములుగు జిల్లా వాజెడు మండలం మారు మూల అటవీ గ్రామమైన పెనుగోలులో కనీస వసతులు లేకున్నా అటవీ మార్గంలో రోజుకు 18 కిలోమీటర్లు నడిచి పట్టుదలతో చదివి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఎన్నికై తన విధులను నిర్వహిస్తున్న యువ ఆదివాసీ విద్యావంతుడైన ఉయిక రమేష్ ని మావోయిస్టు పార్టీకి సహకరించడం లేదని, అదే విధంగా అటవీ ఉత్పత్తుల సేకరణ మీద ఆధారపడి జీవనం కొనసాగించే ఉయిక అర్జున్ ను మావోయిస్టు పార్టీలో చేరమని మావోయిస్టులు ఒత్తిడికి గురిచేయగా, తన స్వగ్రామం పెనుగొలు వదిలి పెనుగొలు కాలనీకి వచ్చి కూలి పనులు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాడు.విరిద్దరూ మావోయిస్టుల వేధింపులతో స్వగ్రామం పెనుగొలు వదిలి, పెనుగొలు కాలనీలో ఉంటున్నా, కేవలం పార్టీకి సహకరించడం లేదనే కారణంతో పోలీస్ ఇన్ఫార్మర్ ముద్ర వేసి నిన్న అర్ధరాత్రి మావోయిస్ట్ లు పదునైన ఆయుధాలతో దాడి చేసి అత్యంత పాశవికంగా హత్యచేయడం జరిగినది. ములుగు జిల్లాలో ఆదివాసీలు తమ జీవనోపాధి కోసం అటవీ ఉత్పత్తులు సేకరిస్తూ పశువులను అడవులలో మేపుతూ జీవనం కొనసాగిస్తుంటారు అలాంటి ఆదివాసి ప్రజల స్వేచ్ఛగా జీవించే నైతిక హక్కులను కాలరస్తు వారు అడవులలోకి వెళ్లకుండా మందుపాతరలు అమర్చి వారి ప్రాణాలను బలిగొంటున్నారు. దీనిలో భాగం గా ములుగు జిల్లా వెంకటాపురం మండలం జగన్నాధపురం గ్రామానికి చెంది న ఇల్లందుల యేసు కట్టెలు కొట్టుకొని జీవనం సాగించేవాడు, మావోయిస్ట్ లు ఆదివాసీ గ్రామ సమీప అటవీ ప్రాంతంలో అమర్చిన మందు పాతర పేలి దుర్మరణం చెందాడు. బేధం గుట్టపై దైవ దర్శనం కోసం వెళ్తున్న భక్తురాలు



డర్రా సునీత అను మహిళ కాలి నడక బాటలో అమర్చిన మందు పాతర పేలి తీవ్ర గాయాల అయ్యి వికలాంగురాలిగా మారింది. ములుగు జిల్లా పోలీసులు బాంబు డిస్పోజల్ బృందలతో కర్రేగుట్ట పై అమరచినటువంటి ప్రేషర్ మైన్స్ ని తొలగించడం జరిగింది. వాటిని అమరచినటువంటి వెంకటాపురం - వాజెడు ఏరియా దళ డిప్యూటీ కమాండర్ రీత తో పాటు కొంత మంది మావోయిస్టులను అరెస్ట్ చేయడం జరిగింది. మారుమూల అటవీ గ్రామంలో నివసిస్తూ కనీస వసతులు లేకున్నా పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించి చుట్టూ పక్కల గ్రామాల యువతకు ఆదర్శంగా నిలిచిన ఉయిక రమేష్ మావోయిస్టు పార్టీకి సహకరించడం లేదనే దురుద్దేశంతో పోలీస్ ఇన్ఫార్మర్ ముద్ర వేసి దారుణంగా హత్య చేయడం జరిగినది. ఆదివాసీల హక్కులను హరిస్తూ వారిపై జరుగుతున్న వరుస సంఘటనలపై పౌర హక్కుల సంఘాలు వెంటనే స్పందించాలి అని ఎస్పీ తెలియజేశారు. మావోయిస్టులు అమాయక ఆదివాసి ప్రజలకు రోడ్లు, విద్య, వైద్యం ప్రభుత్వ ఫలాలను అందకుండా చేస్తూ, ఇలా అమాయక ఆదివాసీ ప్రజల మీద పోలీస్ ఇన్ ఫార్మర్ అనే ముద్ర మోపి హత్యలు చేస్తూ, గ్రామ సమీప అడవులలో, కాలి బాటలలో మందుపాతరలు అమర్చి ఆదివాసీల ప్రాణాలను బలిగొంటూ తద్వారా తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు మావోయిస్టుల దుశ్చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు, ఆదివాసీ ప్రజల హక్కుల రక్షణకై మరింతగా కృషిచేస్తామని ఎస్పి తెలియచేసారు.

# ఇన్ ఫార్మర్ ల నెపంతో ఆదివాసులను హతమార్చడం అన్యాయం

## ఆదివాసి ఉద్యోగ సంఘాల ఆవేదన

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 22 (మేజర్ న్యూస్): వాజేడులో ఇద్దరు ఆదివాసులను ఇన్ ఫార్మర్ ల నెపంతో చంపటం అన్యాయం అని ఆదివాసి ఉద్యోగ సంఘ నాయకులు, తుడుం దెబ్బ నాయకులు ఆరోపించారు. ములుగు జిల్లా కేంద్రంలో బొడ్రాయి వద్ద అత్యవసరంగా సమావేశం అయిన ఆదివాసి ఉద్యోగ సంఘాలు, తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ నేడు ప్రపంచం అంతా విజ్ఞానం వైపు పరుగెడుతుతుంటే ఆదివాసి సమాజం ఇప్పుడిపుడే చదువు, ఉద్యోగం అని ప్రపంచంతో పాటు పరుగులు పెట్టడానికి ప్రయత్నిస్తుంటే మావోయిస్టులు ఇన్ ఫార్మర్ల నెపంతో హత్యలు చేయడం ఆదివాసి సమాజాన్ని కొంత విస్మయానికి గురిచేస్తోంది అని. వాజేడులో జరిగిన ఇద్దరి హత్యల్లో ఒకరు ఉన్నత విద్యను అభ్యసించి పోటీ పరీక్ష లలో విజయం సాధించి పంచాయితీ సెక్రటరీగా పనిచేస్తున్నాడు అని ఆదివాసి ఉద్యోగిని కూడా ఇన్ ఫార్మర్ నెపంతో చంపటం సరైన విధానం కాదు అని, ఇప్పుడే కాదు ప్రతిసారి ఇన్ ఫార్మర్ ల నెపంతో మావోయిస్టులు రాష్ట్రంలో అధికంగా ఆదివాసులనే చంపటం భావ్యం కాదు అని, అంతరించిపోతున్న ఆదివాసులనే ఇంకా చంపటం న్యాయం కాదని, ఇప్పుడిపుడే విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించుకుని బయట సమాజంతో మమేకమవుతున్న ఆదివాసులను చంపవద్దని ఆదివాసి ఉద్యోగ సంఘ నాయకులు, తుడుం దెబ్బ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఇలా విద్యా వంతులను చంపటం వల్ల ఈ ఆదివాసులు ఇంకా అభివృద్ధి కి ఆమడ దూరంలో నెట్టబడుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసులు ఎవరైనా ఏమైనా తప్పు చేస్తే ప్రజా కోర్టులో తప్పు నిరూపించి మందలించండి, తప్ప ఇలా హత్యలతో ఆదివాసి సమాజానికి నష్టం కలిగించే విదంగా ఉండకూడదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయీస్ ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, రాష్ట్ర కార్యదర్శి అన్నవరం రవికాంత్, తుడుం దెబ్బ ములుగు డివిజన్ అధ్యక్షులు, పీసా కమిటీ జిల్లా కార్యదర్శి వజ్జ రాజు, తుడుందెబ్బ ములుగు మండలం అధ్యక్షులు ఈక కుమార్, ఆదివాసి విద్యార్థులు వెంకన్న, వినోదు, సూర్యనారాయణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన తండాలను సందర్శించనున్న కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు



## వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, నవంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధర్మకంచ లోని ఎస్సీ బాలికల వసతి గృహ సముదాయం లోని పై అంతస్తును నర్సింగ్ కాలేజ్ కి కేటాయించిన నేపథ్యంలో దానికి సంబందించి జరుగుతున్న మరమ్మత్తుల పనులను కలెక్టర్ పరిశీలించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరమ్మత్తుల పనులు అన్ని పక్కాగా జరగాలన్నారు. వారం రోజుల్లో పనులన్నీ పూర్తి కావాలన్నారు . తరగతి గదుల్లో ఉండాలిసిన చైర్స్, ఫర్నిచర్, ఫాన్స్ తదితర అన్ని సదుపాయాలు బాగుండాలని, వాష్ రూమ్స్,కిచెన్ రూమ్ లలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమం లో నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధా, మున్సిపాలిటీ డి ఈ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్



కాటారం, నవంబర్ 22, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని కొత్తపల్లి, రేగుల గూడెం, ఏఎంసి కాటారం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకుని కొనుగోలు చేసిన వరి ధాన్యమును వెంట వెంటనే తరలించాలని పేర్కొన్నారు. అధికారులు, కొనుగోలు కేంద్ర ఇన్చార్జిలో పలు సూచనలు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. రిజిస్టర్ నిర్వహణ, ట్రక్ షీట్స్, ప్యాడి క్లీనింగ్ యంత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, పిఏసిఎస్ సీఈవో ఎడ్ల సతీష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.



## రామ్ నగర్, ఎల్ బి నగర్, మాన్య తండాలను సందర్శించిన కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 22 (మేజర్ న్యూస్): మండలంలోని మూడు గిరిజన తండాలను కార్పొరేట్ సంస్థ ప్రతినిధులు శనివారం సందర్శించనున్నారు ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆయా గ్రామాలను సందర్శించి గ్రామస్తులతో చర్చించారు. శనివారం 50 కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు రామ్ నగర్ గ్రామ పంచాయితీ, ఎల్బినగర్, మాన్య తండా లను సందర్శించనున్నారని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శుక్రవారం గోవిందరావు పేట మండలంలోని రాం నగర్ గ్రామ పంచాయితీ, పరిదిలోని ఎల్ బి నగర్, మాన్య తండా లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. సందర్శించారు. ఈ





సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోవిందరావు పేట మండలంలోని రామ్ నగర్ గ్రామ పంచాయితీ, ఎల్ బి నగర్, మాన్య తండా లను శనివారం దాదాపు 50 కార్పొరేట్ సంస్థ ప్రతినిధులు సందర్శించనున్న నేపథ్యం లో గ్రామ సభలు ఏర్పాటు చేయుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మండల అధికారులను ఆదేశించారు. గ్రామము లలో కావాల్సిన వాటర్ ట్యాంకు, స్ట్రీట్ లైట్స్ తదితర సౌకర్యాలు, గ్రామ ప్రజలకు కావాల్సిన ఇంకా ఇతర సౌకర్యాల గురించి గ్రామ సభలో కార్పొరేట్ సంస్థ ప్రతినిధులకు తెలియ పర్చుటకు ప్రజలకు అవగాహన కల్పించి గ్రామ సభలకు హాజరు కావాల్సిందిగా తెలియ పరచాలని సూచించారు. ఈ కార్యక్రమములో నిర్మాన్ సంస్థ సతీష్, డేవిడ్, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపిడిఓ జవహర్ రెడ్డి, ఎంపిఓ శరత్, పంచాయితి సెక్రటరీ స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 22 (మేజర్ న్యూస్): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి వచ్చిన ధాన్యం ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో చూసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఖరీఫ్ 2024-25 సీజన్లో ధాన్యం కొనుగోలు పై కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సలహాలు సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా వ్యవసాయశాఖ అధికారులు, వారి సిబ్బంది, ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి వచ్చిన ధాన్యం ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో, లేదో పరిశీలించిన తర్వాత మాత్రమే రైతులకు టోకెన్లు ఇచ్చి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ధాన్యం కొనేలా చూడాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో అధికారులు ఏమైనా అవకతవకలకు పాల్పడినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే అట్టిధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. లేని యెడల అట్టి కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్య తీసుకోవటం తో పాటు, అట్టి కేంద్రమును రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, జిసిసి డిఎం ప్రతాప్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిని తేజోవతి, వ్యవసాయ శాఖ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి

### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### - సర్వే రికార్డుల డాటా ఎంట్రీనీ పరిశీలన



మరిపెడ, నవంబర్ 22,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ మండలం తండధర్మారం, పురుషోత్తమాయగూడెం, అబ్బాయిపాలెంలలో ధాన్యం కొను గోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తనిఖీ చేసి,రోజువారి ధాన్యం కొనుగోలు,రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ సూచనల ప్రకారం కేంద్రాలను నిర్వహించాలని,అన్ని వసతులు సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం మరిపెడ ఎంపీడీవో కార్యాలయం,మోడల్ స్కూల్, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్,చిన్న గూడూరు మండల కేంద్రంలోని సెంట్ ఆగస్టిన్ స్కూల్ లలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రికార్డుల డాటా ఎంట్రీనీ పరిశీలించారు.ఇప్పటికే శిక్షణ పొందిన డాటా ఎంట్రీ ఆపరేటర్స్ ద్వారా ఎంట్రీ జరుగుతుందని.క్షేత్రస్థాయిలో స్వీకరించిన వివరాల నమోదును ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.వారి వెంట జడ్పీ సీఈవో పురుషోత్తం,మరిపెడ తహసిల్దార్ సైదులు,ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు తదితరులు ఉన్నారు.

# నూతన విద్యా విధానానికి ప్రభుత్వం శ్రీకారం




భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 22 మేజర్ న్యూస్: నూతన విద్యా విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అందులో భాగంగానే కమిషన్ ఆధ్వర్యంలో చర్చా వేదికలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి తెలిపారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణరాష్ట్ర సమగ్ర విద్యా విధానంపై ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు, తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర వర్గాల ప్రజలతో చర్చా, సూచనలు, సలహాల స్వీకరణ.కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా కమిషన్ పదవీ బాధ్యతలు చేపట్టి రెండు నెలల నెలలయిందని, ఇప్పటి వరకు దాదాపు 70 సమావేశాలు నిర్వహించామని తెలిపారు. టీచర్స్, లెక్చరర్స్, యూనివర్సిటీ ఫ్యాకల్టీలతో పాటు క్షేత్రస్థాయిలో పర్యటనలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనల్లో ప్రభుత్వ పాఠశాలలో పాటు కేంద్రీయ విద్యాలయాలు, యూనివర్సిటీలు, కార్పొరేట్ స్కూల్స్, కాలేజీ లుపర్యతుస్తున్న ట్లు తెలిపారు. పర్యటనల ముఖ్య ఉద్దేశ్యం ఈ రోజు విద్యా పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, గత పాలకులు చేసిన అరాచకాల వల్ల విద్యా వ్యవస్థ దెబ్బతిందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలు విద్యా విధానం నాశనమైందని తెలి



పారు. దేశంలో ప్రతి రెండు మూడు సంవత్సరాలకు చేసే సర్వేలలో 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మొత్తం మొత్తం పరిశీలించగా మన రాష్ట్రం యొక్క ర్యాంకు విద్యా విధానంలో 32 స్థానంలో ఉందని తెలిపారు. దాన్ని బట్టి మన విద్యా వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిన క్రమంలో భాగంగా ఏ విధంగా విధాన పరమైన నిర్ణయాలు చేస్తే బాగుంటుంది, విధానాలు అమలు చేయాలో క్షేత్రస్థాయిలో పర్యటించి విధివిధానాలు రూపొందించాలని విద్యా కమిషన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. కమిషన్ చాలా సీరియస్ గా స్టడీ చేస్తున్నట్టు ఆయన స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థ యొక్క పనితీరును పక్క రాష్ట్రాలు, విదేశాల్లో కూడా పర్యటిస్తూ అధ్యయనం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కేరళ, ఢిల్లీ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో పర్యటిస్తూ విద్యను ఏ విధంగా బలోపేతం చేస్తే బాగుం



టుందని సీరియస్ గా స్టడీ చేసి ప్రభుత్వానికి ఒక పాలసీ అందజేయనున్నట్లు ఆకునూరి మురళి స్పష్టం చేశారు. ఈ విధంగా చర్చా వేదిక నిర్వహించడం వల్ల మీ సలహాలు, సూచనలు అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకొని ఒక మంచి విద్యా పాలసీ రూపకల్పంలో మీరందరూ భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఫీడ్ బ్యాక్ లో మీరిచ్చిన సలహాలు సూచనలు విద్యా వ్యవస్థకు ఆయుధాలని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో గద్వాల జిల్లా చాలా వెనుకబడి ఉందని, అందుకనే అక్కడ నుండే ఈ చర్చా వేదికలు ప్రారంభించామని, తరువాత స్థానాల్లో భూపాలపల్లి, ములుగు జిల్లాలు అత్యంత వెనుకబడి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అందుకనే వెనుకబడిన ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రతి జిల్లాలలో ఇలాంటి చర్చా వేదిక నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇక్కడ మీరు మాట్లాడొచ్చో మాట్లాడకూడదని కాదని ఒక మంచి పాలసీ రూపకల్పనలో. మీరు భాగస్వాములు అవుతున్నారని అన్నారు. ప్రభుత్వపరంగా మీరు ఎంప్లాయిస్ అయినా పర్వాలేదు, ప్రభుత్వ టీచర్స్ అయినా పర్వాలేదు సలహాలు సూచనలు అందజేయాలని సూచించారు. నాణ్యమైన విద్యా విధానం అమలుకు మీరిచ్చే సలహాలు సూచనలు చాలా



అమూల్యమైన వని తెలిపారు. ఇలాంటి చర్చా వేడుకలు నిర్వహణ వల్ల మంచి మంచి ఐడియాలు వస్తాయని తద్వారా ఒక మంచి పాలసీ రూపకల్పనకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. చర్చ కొచ్చిన ప్రతి అంశాన్ని నమోదు చేసుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర మీ తరపున మాట్లాడేందుకు మాకు అవకాశం కల్పించారని ఆయన తెలిపారు. మీ అందరి, సలహాలు సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేందుకు ఇదొక అవకాశమని చర్చ వేదికకు వచ్చిన ప్రతి ఒక్కరిని అభినందించారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో విద్యావ్యవస్థలో ప్రీ ప్రైమరీ విద్య నుండి ఉన్నత విద్య వరకు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య బోధన, నైపుణ్య మైన శిక్షణ, ఉపాధి కల్పన కోసం అందరికీ జీవితకాల అభ్యాసనాన్ని ప్రోత్సహించి విద్యలో నూతన సంస్కరణలు తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి ఉపాధ్యాయులకు అధ్యాపకులకు, మండల విద్యాశాఖ అధికారులకు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు, విద్యార్థులకు స్వాగతం పలికారు. జిల్లాలో మొత్తం పాఠశాలలు 541 మొత్తం విద్యార్థులు 46862 దీనిలో ప్రభుత్వ పాఠశాలలు(ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్) 432, కేజీబీవీలు 11, మోడల్ స్కూల్స్ 6 యుఆర్ఎస్ 1 ఉన్నాయని, ఈ మొత్తం 450 పాఠశాలలో 19500 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ఇతర ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు 23 ఉన్నాయని, అందులో జ్యోతిబాపూలే పాఠశాలలు 5, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు 2, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు 2, ఆశ్రమ స్కూల్స్ 7, టీ డబ్ల్యూ పిఎస్ 6, మైనారిటీ గురుకులం 1 ఉన్నాయని వీటిలో 5689 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ యాజమాన్యంలో నడిచే పాఠశాలలు 68 ఉన్నాయని వీటిలో 20955 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు.కమిటీ సభ్యులు జ్యోత్స్న రెడ్డి మాట్లాడుతూ చర్చ కు వచ్చిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటామని, మంచి సలహాలు, సూచనలు ఇచ్చారని అభినందించారు. ఈ చర్చా వేదికలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డిపిఆర్వో శ్రీనివాస్, ఎస్సి, బిసి సంక్షేమ అధికారులు సునీత, శైలజ, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

రఘునాథ్ పల్లి నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: రఘునాథపల్లి లోని సెయింట్ ఆల్ఫోన్స్ హై స్కూల్లో సమగ్ర ఇంటింటి సర్వే డాటా అప్లోడ్ కొరకు ఏర్పాటు చేసిన కంప్యూటర్ కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి సర్వే ఆన్లైన్ డాటాను ఎటువంటి పొరపాటు లేకుండా అవగాహనతో చేపట్టాలన్నారు.అధికారులు కేంద్రాన్ని నిరంతరం సందర్శించి ఆన్లైన్ డేటా త్వరితగతిన పూర్తి చేసేలా పర్యవేక్షించాలన్నారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ మోసిన్ ఇతర అధికారులు సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు. అదేవిధంగా క్రీస్తు జ్యోతి





ఇంజనీరింగ్ కళాశాలలో చిల్పూర్ లోని విద్య వనరుల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమగ్ర ఇంటింటి సర్వే ఆన్లైన్ డేట్ ఆ ప్రక్రియను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. టాటా ఎంట్రీ అవగాహనతో చేపట్టాలని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట అధికారులు పాల్గొన్నారు



## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన దేవేందర్

కాటారం, నవంబర్ 22, మేజర్ సూర్య న్యూస్: ఈనెల 8,9,10 తేదీల్లో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 హ్యాండ్ బాల్ ఛాంపియన్ ట్రోఫీ లో వరంగల్ జట్టు తరపున కాటారం గురుకుల పాఠశాల విద్యార్థి బి దేవేందర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి లాలు తెలిపారు. త్వరలో చతిస్గడ్ రాష్ట్రంలో జరిగే పోటీలకు తెలంగాణ నుండి దేవేందర్ పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా అభినందన సభలో వీరికి శిక్షణ ఇచ్చిన పిడి మహేందర్, పిటి శ్రీనివాస్, మూల వెంకటేష్ లను స్కూల్ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్, జూనియర్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి తదితరులు పాల్గొన్నారు

## సమస్యలపై విద్య కమిషన్ చైర్మన్ మురళికి వినతి పత్రం అందించిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు



భూపాలపల్లి రూరల్ నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని విద్యారంగ సమస్యల మీద తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ పక్షాన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని అనేక పాఠశాలల్లో వాష్రూమ్స్ , నీటి సౌకర్యం , కాంపౌండ్ వాల్ కొరత ఉందని, గత ప్రభుత్వ హాయంలో మన ఊరు మనబడి పథకంలో మంజూరు అయిన బడ్జెట్ సరిపోలేదని, పాఠశాలల సౌకర్యార్థం వివిధ రకాలగా ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు పాఠశాలల మరమ్మతులకై బడ్జెట్ విడుదల చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంఘం పక్షాన కోరినట్లు వారు తెలిపారు. 317 జీవో మూలంగా నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని, కేజీబీవీ మోడల్ స్కూల్ గురుకుల పాఠశాలల సమస్యలతో పాటు అందులో పనిచేసే ఉపాధ్యాయులు , సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి, చిట్యాల ,మహాదేవపూర్ మండల బాధ్యులు చేరి ప్రభాకర్, మడక మధు లతోపాటు సీనియర్ నాయకులు టి సుదర్శన్ లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



చిట్యాల, నవంబర్ 22 మేజర్ న్యూస్: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన చర్లపల్లి రాజు అనారోగ్యంతో మృతి చెందగా తోటి పదవ తరగతి మిత్రులు శుక్రవారం మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. 2008 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు కలిసి సుమారు 15వేల రూపాయలు సేకరించి మృతుని భార్య రజితకు అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొరపల్లి రాజేష్, దామెర రాజు, మహేష్, కృష్ణవేణి, అపర్ణ రసజ్ఞ, మన్విత, దివ్య, రమాదేవి, ప్రవీణ్, మస్తాన్ రెడ్డి, రాజు, రంజిత్, ఓంకార్ తదితరలు ఉన్నారు.

### పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చక్రవర్తి పల్లిలో

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

### డాక్టర్ మహతి- పశు వైద్యాధికారి

వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చక్రవర్తిపల్లి గ్రామంలోఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరమును పశుగణాభి వృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో లక్ష్మీదేవి పేట పశు వైద్య అధికారి డాక్టర్ మహతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా డాక్టర్ జగపతిరావు హాజరై మాట్లాడారు. రైతులకు లింగ నిర్ధారిత వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయడంవలన కలుగు లాభాలను గర్భధారణ రేటు పెంచడానికి సూచనలను తెలిపారు. ఈ పథకంలో ఒక లింగ నిర్ధారిత వీర్య నాలిక ధర 675కాగా,రైతువాటాగా 250, ప్రభుత్వం 425 సబ్సిడీగా ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఒకే పశువుకు వరుసగా రెండు ఎదలలో లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేసినప్పటికీ చూలు కట్టకపోతే రైతు రెండు సార్లు చెల్లించిన వాటా ధనం రూపాయలు 500 తిరిగి రైతు ఎకౌంటు కు పశుగణాభివృద్ధి సంస్థ జమ చేస్తుంది అని అన్నారు. మొదటి కృత్రిమ గర్భధారణ విఫలమై, రెండవ కృత్రిమ గర్భధారణ ద్వారా మగ దూడ జన్మిస్తే 250 తిరిగి రైతుకు జమ చేయ బడును. ఈ పథకంలో నల్లజాతి పశువులకు ముర్రా జాతి వీర్యము, తెల్లజాతి పశువులకు సాహివాల్, గిర్, హెచ్. ఎఫ్, జెర్సీ సంకరజాతుల వీర్యము అందుబాటులో ఉంటుంది. కావున రైతులు ఈపథకమును సద్వినియోగం చేసుకొని పాల దిగుబడి పెంచి ఆర్థికంగా నిలదొక్కు కోవాలని కోరారు. మేలు జాతి సంఖ్యను పెంచుకొని



పశు పోషణను మరింత లాభసాటిగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధుల చికిత్స 99 పశువులకు చేయడం జరిగింది నట్టల నివారణ మందు 45 దూడలకు తాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నివారణ మందులు,124 పశువు లకు గర్భస్థవ్యాధి నివా రణ మందులు ఉచితముగాపంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆయిలు మల్లు,గోపాలమిత్రులు రాజేందర్,దామోదర్,శ్రీనివాస్, ఆలేషా,పశువైద్య సిబ్బంది వేణు,తేజవర్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు సవాల్ విసిరిన మావోలు...?

**పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలోనే ఇద్దరి హత్య**

**ఆయుధాలు ఉన్నా గొడ్డలితో నరికి తమ ఉనికిని చాటిన మావోలు**

**ఇంటెలిజెన్స్ వైఫల్యమా.. పోలీసుల నిర్లక్ష్యమా..!**

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 22 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా సరిహద్దు గ్రామాలు భయంతో హడలెత్తిపోతున్నాయి. చత్తీస్గడ్, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దు గ్రామాల ప్రజలు మావోల హత్యకాండతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. గత కొంతకాలంగా తెలంగాణలో మావోయిస్టులు స్తబ్దతగా ఉండటంతో మావోల ఉనికి తెలంగాణలో కోల్పోయారని పోలీసులు భావిస్తున్న క్రమంలోనే ఇన్ ఫార్మర్ నెపంతో మావోయిస్టులు ఇద్దరు ఆదివాసులను నరికి చంపడం పోలీసుల నిఘా వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనం గా నిలుస్తుంది. తెలంగాణ సరిహద్దు పోలీస్ ఉన్నతాధికారుల సమావేశం జరిగిన అతికొద్ది కాలంలోనే మావోయిస్టులు తమదైన శైలిలో తమ ఉనికిని చాటుకునేందుకు ఇన్ ఫార్మర్ల నిబంతో అత్యంత కిరాతకంగా ఇద్దరు వ్యక్తులను నరికి చంపారు. మృతుల్లో ఒకరు పంచాయతీ కార్యదర్శిగా ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగుతున్నారు. పోలీస్ స్టేషన్ కు అత్యంత సమీపంలోనే మావోయిస్టులు ఈ దుశ్చర్యకు పాల్పడడం వెనుక మావోయిస్టుల ఇన్ ఫార్మర్ వ్యవస్థ ఏ మేరకు సరిహద్దు గ్రామాల్లో బలంగా ఉందో స్పష్టం అవుతుంది. జిల్లా ఎస్పీ శబరిష్ నిత్యం పోలీస్ స్టేషన్లను తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు స్టేషన్ హౌస్ అధికారులను అప్రమత్తం చేస్తూ సరిహద్దుల్లో నిరంతర పహారా కాయిస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే ములుగు జిల్లాను అత్యంత పటిష్ట నిగా వ్యవస్థలోకి తీసుకొని వచ్చారు. ఇంత బలమైన నిఘా వ్యవస్థ ఉన్నప్పటికీ మావోయిస్టులు తమ ఉనికిని ప్రకటిస్తూ ఇద్దరు వ్యక్తులను హతమార్చడం వెనుక మావోయిస్టులు అనుసరిస్తున్న విధానాలను, వారి ఇన్ ఫార్మర్ వ్యవస్థకు అద్దం పడుతుంది. తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోనే ఉన్నతాధికారులతో పోలీస్ బాసులు సమావేశమై ఇంటలిజెన్స్ హెచ్చరికలను పోలీస్ అధికారులకు వివరించినప్పటికీ మావోయిస్టుల హత్యాకాండలు జిల్లాలో కొనసాగుతూనే ఉన్నాయి. అయితే ఈ సంఘటనతో ఇంటలిజెన్స్ నిగా లోపమా.. లేక పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనా మావోయిస్టుల హత్యాకాండను ఆదివాసి సంఘాలు సైతం వ్యతిరేకించడం గమనార్హం.

# కార్తీక వనభోజనాలను విజయవంతం చేయాలి

**మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్**

చెన్నారావుపేట నవంబర్ 22 (సూర్యా మేజర్ న్యూస్): వరంగల్, హన్మకొండ జిల్లాల గోపా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24 న ఖిలా వరంగల్ లోని మధ్య కోటలో పిల్లల పార్క్ లో జరిగే కార్తీక వనభోజనాల కార్యక్రమ ఆహ్వాన పత్రికలను చెన్నా రావుపేట మండల కేంద్రంలో మోకు దెబ్బ మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్ అధ్యక్షతన శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా గోపా కోశాధికారి, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గౌడ కులస్తుల ఆరాధ్య దేవత లైన కంట మహేశ్వరస్వామి, కౌండిన్య మహర్షి, రేణుక ఎల్లమ్మ, వనం మైసమ్మలను పూజించుకొని గౌడలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విదంగా కార్తీక మాస పూజ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బీసీ వెల్ఫేర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడ్, టీ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్వర్ గౌడ్, మాజీ మంత్రి విరాసనోళ్ల శ్రీనివాస్ గౌడ్, కనకముడి స్వామి గౌడ్, మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్, స్టేట్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లా ల భోజనాల శాసనసభ్యులు హాజరువుతున్నారని తెలిపారు. ఈ వనభోజనాలకు అధిక సంఖ్యలో గౌడ కులానికి చెందిన గీత కార్మికులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, డాక్టర్స్, న్యాయ వదులు, జర్నలిస్ట్ లు, ప్రజా



ప్రతినిధులు, గౌడ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోపా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మదెల సాంబయ్య గౌడ్, తాళ్ల పెల్లి కొమ్మాలు, దొంతి బాబు, దొంతి సంతోష్, మాచర్ల ఎల్లగౌడ్, గోడిశాల సురేందర్ గౌడ్ , గాదెగోని సాంబయ్య గౌడ్, మచ్చిక సదానందం గౌడ్, పులి రమేష్ గౌడ్, తాళ్లపెల్లి చంద్ర మౌళి గౌడ్, ముంజ శ్యామ్ గౌడ్, తాళ్లపెల్లి చంద్ర మౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి అందుబాటులో లేని వైద్య సిబ్బంది

నర్సంపేట, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ : గ్రామాలలోనివసించే ప్రజలకు ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే వైద్యం చేయించుకోవడానికి ప్రభుత్వం ఒక మంచిఉదేశ్యంతో ప్రాథమిక అరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు చేయడానికి,మందులు ఇవ్వడానికి,ఆయుర్వేద మందులు ఇవ్వడానికి బాగోగులు చూడటానికి పలు సదుపాయాలు ఏర్పాటు చేసి ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి డాక్టర్లను కేటాయించారు.అయితే పలువురు డాక్టర్లు చేసే నిర్లక్ష్యం మూలంగా రోగులకు అందాల్సిన సేవలు అందకపోవడమే కాక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది.ఏకంగా పెద్దసారు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వస్తున్నారని చెప్పి పలు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పి విధులకు డుమ్మా కొట్టిన ఘటన బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జరిగింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటలకు విధులు నిర్వహించాలని జిల్లా ఉపవైద్యాధికారి ప్రకాష్ తెలిపారు.అయితే ఆయన చెప్పిన సమయాలను ఆయన సిబ్బందే పాటించకపోవడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేసిన తనిఖీలు చేసే వారు కానీ,పరిశీలించే వారు లేకపోవడం మూలంగా సమయాలు సరదాగా పాటిస్తూ కాలక్షేపం చేస్తున్నట్లు పరీక్షకు వచ్చిన రోగులు ఆరోపిస్తున్నారు.

– అసలేం జరుగుతోంది అంటే...

మండలంలోని బానోజీ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు సరిగా రావటం లేదని స్థానికులు చెబుతున్నారు.అయితే వాస్తవానికి ప్రభుత్వ వైద్యులు 10:30 దాటాక వస్తారు. ఆలా చూసిన వారు రాకపోవడం ఒకింత ఆశ్చర్యమే అయిన పట్టణానికి చాలా దూరంగా ఉండటం ఎవరైనా చెప్పే వస్తారు కాబట్టి పెద్దగా ఇబ్బందులు లేకపోవడం మూలంగా సరిగా విధులకు హాజరు కావడం లేదని తెలుస్తుంది.అంతే కాకుండా వైద్యుడు అంటే సమావేశాలు,అధికార పర్యటనలు అని విధులు డుమ్మా కొట్టిన సిబ్బంది అయిన వచ్చేటట్లు చూడాలి కదా.ఎవరు లేకపోయే సరికి రోగులు వచ్చి తిరిగి పోవాల్సి వస్తుంది.వైద్యులు విధులకు హాజరు అయ్యేదే 10:30 నుండి 12:30 వరకు అది కూడా హాజరు కాకపోతే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్న మాకు పనులు ఉంటాయని పెద్ద సారు పర్యటనలు పట్నం లో ఉండి ఏర్పాట్లు చేస్తున్నామని సమాధానాలు దాటవేస్తున్నారు.సౌకర్యాలు గొప్పగా ఉన్న అధికారులు ఉపయోగిచుకోక పోయే సరికి వృథాగా మారుతున్నట్లు చూస్తే తెలుస్తుంది.ఆయుష్ వైద్యులు సైతం సరిగా విధులకు హాజరు కారని తెలుస్తుంది.ఉన్నతాధికారులు స్పందించి ఏమైనా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే నిజానిజాలు తెలిసే అవకాశాలు ఉన్నాయి.

**పది దాటినా పత్తా లేని వైద్యులు**

**అటెండర్, ఏఎన్ఎం మాత్రమే అందుబాటులో**

**ఖాళీగా ఉంటున్న కాస్టీ ఖుర్చీలు**

**వైద్యులు అందుబాటులో ఉండరని అంటున్న ప్రజలు**

**ఆయన పట్టింపు లేకపోవడమే ప్రధాన కారణం**

**పెద్ద సారు వస్తున్నారని ఆలస్యం అయిందట**

### – థైరాయిడ్ పరీక్ష కోసం తిరుగుతున్నా – రజిత



థైరాయిడ్ పరీక్ష కోసం రెండు రోజుల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ తిరుగుతున్నట్లు రజిత అనే మహిళ తెలిపారు.గురువారం 11:30 గంటలకు వచ్చినట్లు,పరీక్షలు చేసే అధి కారి పట్నం వెళ్లినట్లు తెలిపింది .గ్రామా లలో ఉండే వాళ్ళమని వైద్యం చేయిం చుకొని పనులకు వెళ్ళాల్సి ఉంటుంది అని,ఆసుపత్రికి వస్తె వైద్యుల కోసం వేచి చూడాల్సి వస్తుందని వారు అన్నారు.





### – జ్వరం తో వస్తే వైద్యుడు లేరు – మల్లయ్య

జ్వరంతో బాధపడుతు బానోజి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రామవరం గ్రామానికి చెందిన వస్తాడు.కానీ వైద్యులు అందుబాటులో లేకపోయే సరికి జ్వరం తో బాధపడుతూ వేచి చూడాల్సిన దుస్థితి దాపురించింది.

ఉదయం పూట నే వైద్యులు లేకపోతే ఇంకెప్పుడు ఉంటారని,పేదవారికి సరైన వైద్యం అందాలని ప్రభుత్వం పనిచేస్తుంటే వైద్యాధికారులు సమయపాలన పాటించకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మల్లయ్య వివరించారు.

### – అందుబాటులో ఉన్నది ఇద్దరే..

రోగులు వచ్చే సరికి విధుల్లో ఉన్నది ఇద్దరు మాత్రమే ఒకరు ఏ ఎన్ ఎం మౌనిక,అటెండర్ రషీద్ మాత్రమే.ఉప వైద్యాధికారి కి పరిస్థితి వివరించగానే ఆగమేఘాల మీద వైద్యులు,సిబ్బంది హాజరు అయినట్లు తెలుస్తోంది.ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వైద్యులు ఇలా అందుబాటులో లేకపోవడం ఎంత వరకు సమంజసం అనేది ఉన్నతాధికారులు ఆలోచించాలి.

# బాంబుల మోతకు బెంబేలెత్తుతున్న రైతులు



### క్రషర్ కాలుష్యంతో పంట నష్టం జరుగుతోందని రైతుల ఆవేదన

నెల్లికుదురు నవంబర్ 22 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని శ్రీ ఇన్ఫ్రా టెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ క్రషర్ లో రోజు రోజుకు బాంబులమోత పెరిగిపోతూ రైతులను హడలేత్తిస్తున్నారని, క్రషర్ కి వచ్చిపోయే వాహనాల ద్వారా విపరీత మైన దుమ్ము కాలుష్యంతో పంటలు నష్టపోతున్నామని రైతులు కమటం నాగయ్య, తండా నర్సయ్య,తండా వెంకటయ్య ఆవేదనవ్యక్తంచేసారు. శుక్రవారం నర్సింహుల గూడెం గ్రామంలోనిసర్వే నెంబర్172, 172బై 31,32లో గల పంట పొలాలు,మిర్చితోటలు క్రషర్ దుమ్ముకు మిర్చిపూతపై పడి ఎదుగుదల లేకుండాపూసిన పూత పూసినట్టుగానే రాలిపోతుందని,ఎన్ని మందులు





కొట్టినప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తపరిచారు.పంట పూర్తిస్థాయిలో నష్టపోతే తోటలకు తెచ్చిన పురుగుల మందులు మేముతాగవలసివస్తుందని అన్నారు. అధికారులు స్పందించి క్రషర్ ని మూసివేయాలనికోరారు.క్రషర్ లో బాంబు పేలుళ్లుచేసే సమయంలోక్రషర్ చుట్టుపక్కల ఉన్న రైతులకు ఎటువంటి సమాచారం అందివ్వడం లేదని, క్రషర్ లో పేల్చే బాంబులఉధృతికి రాళ్లుఎగురు వచ్చి పంట పొలాల్లోపడుతున్నాయనిపంట పొలాల్లోకి మిరప తోటల్లోకి వచ్చే కూలీలుభయభ్రాంతులకు గురై పనికి రావడం లేదనిఅన్నారు. క్రషర్ కారణంగా పంట నష్టం, వాతావరణ కాలుష్యంఎన్నో రకాల సమస్యలు ఎదురవుతున్నాయని, వెంటనే దీనికి పరిష్కారంచూపాలని అధికారులనుకోరుతున్నట్లు తెలిపారు.

# దరఖాస్తులను తిరస్కరించడంపై ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు

### వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి



ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 22 (మేజర్ న్యూస్): క్షేత్ర స్థాయిలో ప్రైవేట్ ఉద్యోగ అధ్యాపకుల ఓటర్ల నమోదు చేసుకున్నవారి దరఖాస్తులను అకారణంగా ఎక్కువగా తిరస్కరించడం పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారి సుదర్శన్ రెడ్డి కి శుక్రవారం వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంపై కూడా ప్రధాన ఎన్నికల అధికారిని సంప్రదించి ఎమ్మెల్సీ ప్రచార విధి విధానాలు కోరగా ఉపాధ్యాయులు ఎవరూ అనధికారికంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని ఉపాధ్యాయేతరులు పాఠశాల విరామసమయాల్లో ప్రచారం చేసుకోవాలని సూచించారు. అట్లాగే క్షేత్ర స్థాయిలో ప్రైవేట్ ఉద్యోగ అధ్యాపకుల ఓటర్ల నమోదు చేసుకున్నవారి దరఖాస్తులను కూడా పరిశీలించే విధంగా తగిన ఆదేశాలు జారీచేస్తామనీ ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారని డాక్టర్ వెంకటస్వామి విలేకరులకు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా

# మరుగుదొడ్లను వినియోగించు కోవాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

### ఘనంగా ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం



మహబూబాబాద్ నవంబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య) ప్రతినిధి: ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మరుగుదొడ్లను వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు అధ్యక్షతన ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం, వాటర్, శానిటేషన్, సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి వాటర్ శానిటేషన్ మిషన్ సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల వినియోగించు కోవాలని,ప్రతి గ్రామపంచాయతీ నుండి మరుగుదొడ్ల నిర్వహణలో ఉన్న ఉత్తమ టాయిలెట్స్ ను గుర్తించి బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను డిసెంబర్ 10 వరకు పూర్తి చేయాలని సూచించారు.మన మరుగుదొడ్లు- మన ఆత్మగౌరవం అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థాయిలో ఉత్తమ సానిటేషన్ వర్కర్లను గుర్తించి సన్మానించడం జరిగిందన్నారు. నూతనంగా మరుగుదొడ్లు నిర్మించుకునే వారికి అనుమతి పత్రాలను మంజూరు చేయడం జరిగిం దన్నారు. అనంతరం మరుగుదొడ్ల నిర్వహణ పరిశుభ్రత పై ప్రత్యేక వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డి ఆర్ డి ఓ, ఎస్బిఎం కన్సల్టెంట్ శ్రావణ్, రవికుమార్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## అమ్మవార్లను దర్శించుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే



తాడ్వాయి నవంబర్ 22మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మలను శుక్రవారం అదిలాబాద్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వేడమ బొజ్జు కుటుంబ సమేతంగా పూజలు చేశారు. ముందుగా వారికి గిరిజన సంప్రదాయం ప్రకారం డోలు,సన్నాయి, వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సమ్మక్క సార్లమ్మను దర్శించుకుని పసుపు,కుంకుమ,సీరె,పూలు,పండ్లు సమర్పించి మొక్కలు చెల్లించారు. దేవాదాయ శాఖ అధికారులు, పూజారులు వారికి తీర్థ ప్రసాదాలు అందించి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క పూజారి సిద్ధ బోయిన స్వామి,ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పుల రవి, రానా రమేష్, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలి

**సరఫరా అవుతున్న బియ్యం, సరుకుల నాణ్యతను పరిశీలించాలి**

**విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి**

**తప్పనిసరిగా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి**

**అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు**

**వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 22 మేజర్ న్యూస్: ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారులను, తహసీల్దార్లను, ఎంపిడిఓలను కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించే అంశంపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాలకు సరఫరా అవుతున్న బియ్యం, సరుకుల నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు.చలికాలంలో విద్యార్థులు ఇబ్బందులు






పడకుండా ఉండేందుకు వేడి నీటి సదుపాయం కల్పించాలన్నారు.వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్.ఓ ప్లాంట్లు పనితీరును పరిశీలించాలని సురక్షిత మంచినీరు అందించాలని సూచించారు. పప్పులు, ఇతర దినుసులు ఇతర సరఫరా సామగ్రి నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.వారానికి కనీసం మూడు సార్లు వసతి గృహాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ఆహార నాణ్యతను పరిశీలించే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాలు,మధ్యాహ్న భోజన సౌకర్యాలు కూడా తనిఖీ చేయాలని అన్నారు. నాణ్యత లోపించి విద్యార్థులు ఇబ్బందులు పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అన్ని వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు తనిఖీలు నిర్వహించి సోమవారం నాటికి సమగ్ర నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈడీఎం నివేదికలు సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి: డాక్టర్ మౌనిక



కాటారం, నవంబర్22, మేజర్ న్యూస్ న్యూస్: ప్రతి విద్యార్థి వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కలిగి ఉండాలని కాటారం మండల వైద్యాధికారి డాక్టర్ మౌనిక అన్నారు. శుక్రవారం మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర వసతి గృహంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ పాఠశాలలో ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నట్లయితే వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. జ్వరం తీవ్రత ఎక్కువగా ఉన్నట్లయితే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ కు తెలిపారు. విద్యార్థులకు భోజనానికి ముందు తర్వాత చేతులను శుభ్రంగా ఉంచుకోవాలి తెలిపారు. విద్యార్థులకు దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. వంటగది, భోజనశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ సుమన్, తిరుపతి రెడ్డి, అసిస్టెంట్ కపర్తి రాజు, ఏ ఎన్ ఎం శ్యామలత, వైస్ ప్రిన్సిపాల్ శశిధర్, ఆశాలు స్వరూప, రాణి, లతా తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ



చిట్యాల, నవంబర్ 22 మేజర్ న్యూస్: డిసెంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహించే మాల మహానాడు సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మాజీ జడ్పిటిసి సభ్యులు ఓరం సమ్మయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో మాల మహానాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసెంబరు ఒకటిన నిర్వహించే మాల గర్జన సభను విజయ వంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి జిల్లా కో కన్వీనర్ తరాల రవీందర్ ఆధ్వర్యం లో మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా పీసర సురేష్, కోకన్వీనర్లుగా బైరం రామకృష్ణ, అంకేశ్వరపు రాజు, కంకణాల శంకర్, మ్యాదరి స్వామి ఏలగొండ తిరుపతి లను ఎన్నుకున్నారు. అనంతరం మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య మాట్లాడుతూ మాలల హక్కుల కాపాడడం కోసం డిసెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే మాలల సింహ గర్జన కు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## ఓటర్ నమోదు పై ప్రత్యేక కార్యక్రమం

చిట్యాల, నవంబర్ 22 మేజర్ న్యూస్: ఓటు నమోదు చేసుకొని వారి కోసం ప్రత్యేకంగా నేడు రేపు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్టు తహశీల్దార్ నల్లబెల్లి హేమ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో తహశీల్దార్ హేమ మాట్లాడుతూ జనవరి 1 2025 నాటికి 18 సంవత్సరములు నిండిన యువతి, యువకులు కొత్త ఓటరుగా నమోదు కొరకు ఆయా గ్రామ పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న బి ఎల్ ఓ లకు పదవ తరగతి మెమో, ఆధార్ కార్డు జీరాక్స్ డాకుమెంట్స్ యుక్తముగా ఫారం -6 ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటర్ గుర్తింపు కార్డ్ యందు ఏదైనా సవరణ కొరకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దారు సూచించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని తహశీల్దార్ నల్లబెల్లి హేమ కోరారు.



## సుద్ధ రేవుల ఆన కట్ట వద్ద మట్టి రోడ్డు ప్రారంభం

### అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి

చెన్నారావుపేట నవంబర్ 22 (సూర్య మేజర్ న్యూస్): సుద్ధ రేవుల ఆన కట్ట వద్ద ఇటీవల చేపట్టిన మట్టి రోడ్డును అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారులో ఉన్న సుద్దరేవుల ఆనకట్ట వద్ద రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో మట్టి రోడ్డు పనులను చేపట్టారు.ఈ మట్టి రోడ్డును ఆయన ప్రారంభోత్సవం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ఉండేందుకు ఈ పనులను చేపట్టినట్టు ఆయన తెలిపారు. రైతులు ఈ రోడ్డును ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కంచ ప్రభాకర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కన్నం సందీప్ గ్రామ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసీ అందజేత



కాటారం, నవంబర్ 22, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గారేపల్లికి చెందిన పస్తం అంజమ్మ కు రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి శ్రీధర్ బాబు ఆదుకున్నారు. గుండె శస్త్ర చికిత్సకు సంబంధించి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబును ఆశ్రయించగా సిఎంఆర్ఎఫ్ మంజూరు ఇప్పించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు ఎల్ఓసి పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మంత్రి శ్రీధర్ బాబుకు అంజమ్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ఉపాధ్యాయుల వేతన చెల్లింపులో అవరోధాలను తొలగించాలని మరిపెడ ఎస్టీఓకు వినతి పత్రం

### టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి



నర్సింహులపేట, నవంబర్ 22 సూర్య మేజర్ న్యూస్: నూతన ఉపాధ్యాయులకు వేతనాల చెల్లింపులలో ప్రాన్ కేటాయింపులు ఆలస్యం చేయకుండా అవరోధాలను తొలగించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మరిపెడ ఎస్టిఓ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో డిఎస్సీ ద్వారా నియమితులైన నూతన ఉపాధ్యాయులకు మరిపెడ ఎస్టిఓ ద్వారా ప్రాన్ ఆలస్యం అవుతుందని వేతనాల చెల్లింపుల అవరోధాలను తొలగించాలని ఆయన కోరారు.నూతన ఉపాధ్యాయుల ఆర్థిక ఇబ్బందులను ఆలోచించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ వేణుగోపాల్,మండల ప్రధాన కార్యదర్శి యనమల శ్రీనివాస్,దంతాలపల్లి ప్రధాన కార్యదర్శి చింతల సురేష్,కొంపల్లి రామయ్య,బూర్గుల యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని తాలు లేకుండా జల్లెడ పట్టాలి

### చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్



చెన్నారావుపేట నవంబర్ 22 (సూర్య మేజర్ న్యూస్): ధాన్యాన్ని తాలు లేకుండా జల్లెడ పట్టాలని చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట పాత సొసైటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యాన్ని తాలు లేకుండా జల్లెడ పట్టాలని అంతేకాకుండా 15 శాతం కంటే ఎక్కువగా తేమ లేకుండా చూసుకోవాలన్నారు. అలాంటి వారికే టోకెన్ ఇవ్వడం జరుగుతుందని సూచించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఆయన వెంట సహకార శాఖ నోడల్ ఆఫీసర్ ఈగ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, సొసైటీ సీఈవో చిట్టె రవి, కొనుగోలు కేంద్రం ఇన్చార్జి మహమ్మద్ సలీం, సాదు కట్టారెడ్డి, జంగిలి ప్రదీప్, జాటోతు రాజ్ కుమార్, ఆవుల నరేష్, జంగిలి ప్రదీప్, అడుప ప్రదీప్, సిద్ధ చిరంజీవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించాలి

### తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి



రేగొండ, నవంబర్22(మేజర్ న్యూస్ సూర్య) : గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ఎరుకల కులస్తులు ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కులస్తులను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో, జిల్లాల స్థాయిలో కార్పొరేషన్ చైర్మన్ లను నియమించాలని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి దాని ద్వారా ఎరుకల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వెంటనే కాంటాలు నిర్వహించాలి

### చెన్నారావుపేట మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి



చెన్నారావుపేట నవంబర్ 22 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వెంటనే ధాన్యం కాంటాలు నిర్వహించాలని చెన్నారావుపేట మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని పాత సొసైటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు చేపట్టకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రాంతాలను నిర్వహించి గ్రామాలలోని రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ విజయాలు వివరించేందుకు కళాయాత్ర




### తెలంగాణ సాంస్కృతిక సారధి

### నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్

చెన్నారావుపేట నవంబర్ 22 నవంబర్ (సూర్య మేజర్ న్యూస్): ప్రజా పాలన ఏడాది పూర్తి చేసు కుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు తెలంగాణ సాంస్క ృతిక సారధి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ అన్నారు.చెన్నారావుపేట, ఖాదర్ పేట గ్రామాలలో సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్క ృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజపాలన కళాయాత్ర నేడు చెన్నారావుపేట మండల కేంద్రంకు చేరుకోవడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సాంస్క ృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్ కళాకారులు తమ ఆట పాటలు, నాటికల ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి రోజు మూడు గ్రామాల్లో ఆటపాటలు, నాటిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలను ఆకర్షించేలా ప్రదర్శనల ప్రణాళిక రూపొందించుకున్నామని ప్రణాళికల ప్రకారం కళాయాత్ర నడుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ మీద వంట గ్యాస్ ను, అందించడం జరుగుతుందని మహిళలు ఆర్టీసీ బస్సులలో ఆధార్ కార్డు చూయించి ఉచితంగా ప్రయాణం చేసేటటువంటి సౌలతి కల్పించిందని, రైతన్నలకు ముఖ్యంగా రెండు లక్షల రుణమాఫీ చేసి రంది పడే రైతుల కళ్ళల్లో ఆనందాలు నింపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండదండగా నిలిచిందని అన్నారు. ఐకెపి సెంటర్ ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సన్న వడ్లకు అదనంగా రూ. 500లు బోనస్ అందిస్తుందని గిట్టుబాటు ధరకే ప్రభుత్వం ధాన్యమును కొనుగోలు చేస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ, నిరుద్యోగులకు రూ. 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసి, నిరుద్యోగుల బతుకుల్లో చిరువెలుగులు నింపిందని అన్నారు. కావున ప్రజలంతా కూడా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చేటుటువంటి సంక్షేమ పథకాలను అర్హులైన వాళ్ళు లబ్ది పొంది ప్రయోజకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్క ృతిక సారధి కళాకారులు యోచన, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, గాదెపాక బాబు , బరిగెల రవీందర్, తాళ్ల పెల్లి అశోక్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రయ్య మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

### బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి

### నాగజ్యోతి,జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు

తాడ్వాయి నవంబర్ 22మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నార్లపూర్ గ్రామంలోని ఎనగంటి భద్రయ్య మృతి పార్టీకి తీరని లోటు అని బి ఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బాడె నాగజ్యోతి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ రావు అన్నారు .శుక్రవారం కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం కొత్తూరు గ్రామానికి చెందిన ఎంఆర్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జలప్రసాద్ తండ్రి గజ్జల దుర్గయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రదీప్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్



గోవింద నాయక్, మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, జిల్లా సీనియర్ నాయకుడు భూక్య జంపన్న,మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కాకలింగయ్య,రేగ నరసయ్య, మాజీ సర్పంచ్ శ్రీధర్,సీనియర్ నాయకుడు పత్తి గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి,రఫీక్ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా వుండాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన

### పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్

### సైబర్ నేరాల పట్ల గ్రామస్తులకు అవగాహన

గోవిందరావుపేట, నవంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య): సైబర్ నేరాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పసర ఎస్సై అచ్చ కమలాకర్ రైతులకు సూచించారు. మండలంలోని చల్వాయి గ్రామంలోని వడ్లు కొనుగోలు కేంద్రాలను శుక్రవారం పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్ తనిఖీ చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పస్రా ఎస్ఐ రైతులను ఉద్దేశించి మట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ పంటలలో భాగంగా వరి కోతలు నడుస్తున్నాయి. వరి కోతలు కోసినాక వడ్లను ధాన్యం కొనుగోలు సెంటర్ లోనే అమ్మాలని, దళరులకు అమ్మి మొసపోవద్దని, వడ్లు అమ్మిన డబ్బులు బ్యాంకు ఖాతాలో వేసే సందర్భంలో సైబర్ నేరగాల ఉచ్చులో చిక్కవద్దని సూచించారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు కానీ, ఓటిపి కాని, తెలియని వ్యక్తులు పంపిన లింకులు ఓపెన్ చేయరాదని, ఎటువంటి వివరాలుకూడా ఎవరికీ చెప్పొద్దని అలా చేసినచో మీ బ్యాంక్ అకౌంట్ లో వున్నా డబ్బు పోతుందని తెలియజేశారు. మండలం లోని చల్వాయి గ్రామానికి వెళ్లి ప్రజలకు పలు సూచనలు కుడా తెలియజేశారు. మండలంలోని రైతులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్టయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించడం జరిగింది.

## పంచాయతీ కార్యదర్శి హత్య హేయమైన చర్య



తాడ్వాయి నవంబర్ 22మేజర్ న్యూస్ సూర్య: వాజేడు మండలం లోని విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శిని మావోయిస్టులు హత్య చేయడం ఏయమైనా చర్యని పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు శుక్రవారం మధ్యాహ్నం విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.తాడ్వాయి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మండలంలోని 18 గ్రామపంచాయతీల కార్యదర్శిల తోపాటు పంచాయతీరాజ్ విభాగం ఉద్యోగులు గంటపాటు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మావోయిస్టులు ఒక ఉద్యోగిని హత్య చేయడంసరి కాదని ఖండించారు. ఏది ఏమైనప్పటికీ ఇలాంటి ఘాతుకానికి పాల్పడడం ఏయమైన చర్యని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాణితోపాటు పంచాయతీరాజ్ ఉద్యోగులు ,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



### గురుకుల పాఠశాలలో

# వైద్య శిబిరం

చిట్యాల, నవంబర్ 22 మేజర్ న్యూస్: ప్రపంచ యాంటీ మైక్రోబయల్ వారోత్సవాలలో ఓడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వ ర్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ రాగల్ల మౌనిక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరం లో పాఠశాల విద్యార్థులను పరీక్షించి మందులను ఉచితముగా పంపిణీ చేశారు. అనంతరం వైద్యురాలు మౌనిక మాట్లాడుతూ వైద్యుల సలహా మేరకు మాత్రమే యంటీ బయాటిక్స్ మందులు వాడాలని. ఎవరూ స్వంతంగా వాడకూడదని చెప్పారు.వైద్య శిబిరాలను ఉపాయే గించుకోవాలని చలి కాలంలో వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో హెచ్ఈఓ సంజీవరెడ్డి, ఏ యన్ యం సుమలత, జయలత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పరిశోధనలో నకిలీ విత్తనాలైతే చట్ట ప్రకారం చర్యలు తప్పవు

### మరిపెడ ఏడిఏ విజయ చందర్



నర్సింహులపేట,నవంబర్ 22 సూర్య మేజర్ న్యూస్: జైశ్రీరామ్ గోల్ విత్తనాల పరిశోధనలో నకిలీ విత్తనాలైతే విత్తన చట్ట ప్రకారం చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ మరిపెడ ఏడిఏ విజయ చందర్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో జైశ్రీరామ్ గోల్ విత్తనాలతో నష్టపోయిన రైతుల పంట పొలాలను మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా ఏడిఏ విజయ్ చందర్ మాట్లాడుతూ జైశ్రీరామ్ గోల్ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు మేలు జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్,మిర్యాల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్య పై స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జగన్మోహన్ రెడ్డి

ఖానాపూరం నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలంలో పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు. మండల కేంద్రంలోని హరితమిత్ర రైతు సంఘం ఎంఏసిఎస్ కు చెందిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, బుధరావుపేట పద్మావతి ఎఫ్ఓపి కేంద్రాన్ని, ధర్మారావుపేట గణపతి ఎంఏసిఎస్ , రంగాపురం శ్రీ హనుమాన్ ఎంఏసిఎస్ కు చెందిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బ్లాక్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు లు ప్రారంభించారు. ఈ కార్ర్యమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు, సెంటర్ ఇంచార్జీ లు పాల్గొన్నారు.

## గాయపడ్డ వ్యక్తికి హార్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్



కాటారం, నవంబర్ 22, మేజర్ సూర్య న్యూస్ :కాటా రం గ్రామ పంచా యతీ లోని గారెపెల్లి లోని రజక వాడకు చెందిన పున్నం సతీష్ కు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. శుక్రవారం తోట జనార్ధన్ సతీష్ ఇంటికి వెళ్లి పరామర్శించి, ప్రమాద వివరాలను తెలుసుకొని ఆర్థిక సహాయం అందించారు. తోట జనార్ధన్ వెంట నాయకులు పసుల శంకర్, ఇప్పలపల్లి దేవేందర్, పైడాకుల మహేందర్, మానెం రాజబాబు, పున్నం మహేష్, రాహుల్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ కాళి ప్రసాద్



గీసుగొండ నవంబర్22 మేజర్ న్యూస్ (సూర్య)15వ డివిజన్ గొర్రె కుంట గ్రామానికి చెందిన కందుల అయిలమ్మ, మొగిలిచర్ల గ్రామానికి చెందిన గణిపాక స్వామి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేష్, ప్రభాకర్, నాగరాజు, మహేష్, రాములు, రవి వర్మ, రఘుపతి, బిల్లా సదానందం, వీరస్వామి, రవి, కార్యకర్తలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ లేఖను కలెక్టర్‌కు అందజేసిన బిజెపి బీజేవైఎం నేతలు

గణపురం (రూరల్) నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: నవంబర్ 11న జిల్లాకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ మండల నిరుద్యోగ యువత ఉపాధి తదితర సమస్యలపై వినతులను స్వీకరించిన ఆయన వెంటనే స్పందించారు. గణపురం మండల అభివృద్ధిపై స్పందించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు లేఖను పంపించగా గణపురం మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ నిరుద్యోగ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. దీంతో స్పందించిన బండి సంజయ్ కుమార్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కు లేఖ రాయడం జరిగింది అందులో ముఖ్యంగా కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఓపెన్ కాస్ట్ 3 (ఓసి3) గణపురం మండలంలో ఉన్న ఇతర ప్రాంత వారిని పనిలోకి తీసుకోవడం వల్ల గణపురం మండల యువత నిరుద్యోగులుగా మారుతున్నారని అలాగే జెన్ కో ఓసి త్రీ బాంబ్ బ్లాస్ట్ ల వల్ల ఏర్పడుతున్న కాలుష్యం ఇల్లు బీటలు పారడం జరుగుతుందని గణపురం మండలాన్ని ప్రభావిత ప్రాంతంగా గుర్తించాలని ఈ సంస్థల నుంచి వచ్చే సి ఎస్ ఆర్ నిధులను మండల అభివృద్ధికి మాత్రమే కేటాయించాలని వినతిలో పేర్కొనగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



కుమార్ ఇక్కడి పరిస్థితులపై స్పందించి లేఖను స్థానిక నేతలకు పంపించగా భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు బీజేవైఎం నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు జన్నే మొగిలి, బీజేవైఎం కళాశాలలవిభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బీజేపీ దళిత మోర్చ కన్వీనర్ దుప్పటి భద్రయ్య మండల నాయకులు చేలుమల్ల ప్రవీణ్ కుమార్ తదితరులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## వైభవంగా దివ్య మహా పడి పూజ



మంగపేట, నవంబర్ 22, సూర్య( మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రమనక్కపేట గ్రామంలో కన్నె స్వామి కూచన పూర్ణ చందర్ రావు, రోజా దంపతులు శుక్రవారం రాత్రి దివ్య మహా పడి పూజా కార్యక్రమం ఏర్పాటు చేయగా, గురు స్వాములు సూరి బాబు స్వామి, ఇందారపు



లక్ష్మణ రావు స్వామి, కర్రి శ్యామ్ బాబు స్వామి, కనుకుంట్ల నాగరాజు స్వామి, ఆధ్వర్యంలో ఈ మహోత్సవ వేడుక వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మొరం మణికంఠ, రామకృష్ణ, బట్ట సంతోష్, లవకుమార్, భాస్కర్, ఎర్రం మహేష్ స్వాములు అరటి బోదెలతో చూడ ముచ్చటగా పడి నిర్వహించగా, అర్చకులు సదానందా చారీ పూజా కార్యక్రమాలు చేశారు. ఈ వేడుకను తిలకించేందుకు వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరాగా, స్వాముల భక్తి పాటల, భజనలతో గ్రామంలోని వీధులు మార్మోగాయి. అనంతరం అంగరంగ వైభవంగా అయ్యప్పకి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన స్వయంకృషి సేవ సంస్థ

భూపాలపల్లి రూరల్ నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య:స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో దేవరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్లు లను పంపిణీ చేశారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి సహకారంతో స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్ లను స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ కు అందించగా వాటిని శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమములో రేగులగూడెం మాజీ సర్పంచ్ లు నవీన్ రావు , వంశవర్ధన్ రావు, గద్దె సమ్మిరెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలు అని దేశాభివృద్ధిలో విద్య ముఖ్య పాత్ర పోషిస్తుంది అని విద్యార్థులు అన్ని అవకాశాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు.కార్యక్రమంలో స్వయంకృషి ఫౌండేషన్ కొట్టే సతీష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా 10వ తరగతి వార్షిక పరీక్షల సమీపిస్తున్న సమయంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇస్తున్నామని, వాటిని సరిగా వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయటంలో కృషిచేసిన స్వయంకృషి ఫౌండర్ కొట్టే సతీష్, సంస్థ బృందాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అడగగానే సహకారం అందివ్వటానికి ముందుకు వచ్చిన గద్దె సమ్మిరెడ్డి స్వయంకృషి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో గ్రామస్తులు గుడిపాటి రమేష్ రెడ్డి , కామిడి వెంకట్ రెడ్డి, కామిడి శ్రీను , అనంతుల శ్రీను , మిర్యాల శ్రీను, దావా రాజిరెడ్డి, కాల్వ పెల్లి బుచ్చయ్య, దోమ భాస్కర్, గద్దె దేవేందర్, స్వయంకృషి సభ్యులు సుమన్, అఖిల్, సాయి ,రవి, వేణు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాన్ని ఆపాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్

భూపాలపల్లి రూరల్ నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య:కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాన్ని ఆపాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ (ఎం)రాష్ట్ర కమిటీ నాయకులు జె వెంకటేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ సింగరేణి కమిటీ హాల్లో 2వ రోజు జరిగిన సిపిఐ(ఎం) 3వ మహాసభల అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు జె . వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనేక విధ్వంసాలకు పాల్పడుతుందన్నారు. ప్రజలకు ఉపయోగపడే పలు కంపెనీలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు. సింగరేణి బొగ్గు బ్లాగులను కేంద్ర ప్రభుత్వం వేలం వేసే పద్ధతిని నిలుపుదల చేయాలని సింగరేణి ప్రాంతంలో ఉన్న బొగ్గు బ్లాక్లను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ ప్రజా సంక్షేమానికి ఇచ్చిన 6 హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సిపిఐ (ఎం) జిల్లాలో పెరుగుతూ, సమరశీల పోరాటాలు చేస్తూ,ప్రజల పక్షాన ఎర్రజెండా ఎప్పటికీ అండగా ఉంటుందని నిరంతరం ఉద్యమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంపేటి రాజయ్య, చెన్నూరు రమేష్, పోలం రాజేందర్, వి. రాజయ్య, గుర్రం దేవేందర్, సంఘం ప్రీతి ఆతుకూరి శ్రీకాంత్, వందమంది మహాసభ ప్రతినిధులు పాల్గొన్నారు.




## నాటు వైద్యం చేస్తామని బంగారు వస్తువులు ఎత్తుకెళ్లిన దుండగులు

### మోసపోయిన వృద్ధ దంపతులు

### నిందితుల అరెస్టు రిమాండ్ తరలింపు



ఆత్మకూర్ నవంబర్ 22, (సూర్య న్యూస్): నాటు వైద్యం పేరుతో మాయ మాటలు చెప్పి వృద్ధ దంపతులను బూరడి కొట్టించి వృద్ధ మహిళ మెడలోని రెండున్నర తులాల పుస్తెలతాడు అర్ధతులం చెవి కమ్మలు ఎత్తుకెళ్లిన సంఘటన ఆత్మకూరు మండలంలో ని పెంచికలపేట గ్రామంలో 20 రోజుల క్రితం చోటుచేసుకుంది ఆత్మకూరు సిఐ సంతోష్ ఆధ్వర్యంలో 20 రోజుల్లో దర్యాప్తు నిర్వహించి నిందితులను పట్టుకుని రిమాండ్ తరలించారు. పరకాల ఏసీపి కిషోర్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా ఇందిరానగర్ కి చెందిన ముదిర్నే రత్నకుమార్ అలియాస్ పుల్లయ్య అతని భార్య ముదిర్నె రత్నకుమారి ఆలియా శాంతి, చిక్కు వెంట్రుకలు మూలికా వైద్యం స్టీలు సామాన్లు విక్రయాలు జరుపుతూ ఇటీవల కొంత కాలం గా నర్సంపేట మండలం ముత్తోజుపేట గ్రామంలో నివసిస్తున్నారు. చిక్కు వెంట్రుకల వ్యాపారంలో భాగంగా రత్నకుమారి ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి వచ్చి చిక్కు వెంట్రుకలు కొంటామంటూ గ్రామంలో తిరుగుతుండగా రత్న కుమారికి వృద్ధ జంట తారసపడింది. వృద్ధ మహిళ మెడలోని బంగారు వస్తువులపైన కన్నేసిన రత్నకుమారి వాటిని ఎలాగైనా చేతికించుకోవాలని పన్నాగం పన్ని వృద్ధులకు ఆరోగ్యం సక్రమంగా ఉండటం లేదని చేతబడి చేసి ఉంటారని తనకు తెలిసిన వ్యక్తి చేతబడి నయం చేస్తాడని మాయమాటలతో వృద్ధులను నమ్మించింది. అక్కడి నుండి ఇంటికి వెళ్లిన రత్నకుమారి భర్త రత్నకుమార్ కు వృద్ధ దంపతుల వివరాలను తెలియజేయా గా ఈనెల 12వ తేదీన ఉదయం మండలంలోని పెంచికలపేట గ్రామానికి చేరుకున్న రత్నకుమార్ వైద్యం చేస్తామంటూ వృద్ధ దంపతుల ఇంటికి చేరుకొని చేతబడి పోవాలంటే ఒంటి పైన ఉన్న బంగారు ఆభరణాలు తీసి ఇస్తే పూజ చేస్తానని తనతో తెచ్చుకున్న స్టీల్ డబ్బాలో పుస్తెలతాడు, చెవి కమ్మలు సుమారు మూడు తులాల తూకం కలవి అందులో వేసి వృధా దంపతుల కళ్ళు కప్పి నగలు వేసిన డబ్బాను తన బ్యాగ్ లో పెట్టుకొని కాలి డబ్బాలో బియ్యం పోసి వృద్ధ దంపతులకు పూజ చేశానని మధ్యాహ్నా వరకు తెరవకుండా ఉంచాలని చెప్పి అక్కడ నుంచి ఊడయించాడు. అపహరించిన సొమ్ములను ములుగు లో అమ్మేందుకు రతన్ కుమార్ రత్నకుమారి టీవీఎస్ ఎక్సెల్ ఏపీ ఙ్ఞ4224 నెంబర్ గల వాహనంపై వెళుతుండగా వారిని వాళ్లని పట్టుకొని సొమ్ములను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఆయన తెలిపారు కేసు చేదించి నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై పరమేశ్వర్, హెడ్ కానిస్టేబుల్ నర్సింగరావు, కానిస్టేబుళ్లు ఏ రమేష్ బి రమేష్ ల అభినందించి రివార్డును అందజేశారు.





## సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ ప్రారంభం

వెంకటాపురం నూగూరు, నవంబర్ 22 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం 18 గ్రామ పంచా యతీలలో ఇటీవల నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే పూర్తయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం నుండి ఆన్లైన్ డేటా ఎంట్రీ చేయడం ప్రారంభించడం జరిగింది. ఈ మేరకు 32 మంది ఆపరేటర్లు ఆన్లైన్ డేటా కార్యక్రమంలో కంప్యూ టర్ లో సమాచారం చేసే పనులను చేపె ట్టారు. మండలంలోని 18 పంచాయతీలలో మొత్తం 11వేల 261 కుటుంబాలు ఉండగా, సమగ్ర సర్వే ఎన్యూమరేటర్ ఆయా కుటుంబాల నుండి వివరాలు ఇంటింటికి వెళ్ళి సేకరించి నమోదు చేయగా ఆన్లైన్ చేయడం వెంకటాపురం మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించడం జరిగింద ఈ సర్వే ను ఎప్పటికప్పు డు పరిశీలిస్తూ ఎన్యూమరేటర్లకు తగు సూచనలు, సలహాలు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవోరాజేంద్రప్రసాద్, మండల పంచాయతీ అధికారి హనుమంతరావులు సమగ్ర సర్వే ఎన్యూమరేటర్ల పాల్గొనడం జరిగింది.

## ముమ్మరంగా కొనసాగుతున్న సర్వే కంప్యూటరీకరణ

వెంకటాపూర్(రామప్ప) నవంబర్22మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయం మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)వివరాలతో కంప్యూటరీకరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశ హాలులో 30 కంప్యూటర్లను ఏర్పాటు చేసి సర్వే చేసిన ఎన్యుమరేటర్లను పిలిపించి కంప్యూటర్ ఆపరేటర్లతో దగ్గరుండి తప్పులు పోకుండా కంప్యూటరీకరణ పనులను ముమ్మరంగా చేపిస్తున్నట్లు వెంకటాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మూడ్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాజు మాట్లాడుతూ. వెంకటాపూర్ మండల వ్యాప్తంగా 95 ఎన్యుమరేషన్ బ్లాకులకు గాను 81 మంది ఎన్యుమరేటర్లతో 11077 కుటుంబాల సర్వేను పూర్తి చేపించడం జరిగిందని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కంప్యూటరీకరణ



కోసం అన్ని ఏర్పాట్లు చేసి 700కు పైగా కుటుంబాలను కంప్యూటరీకరించినట్లు తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ప్రత్యేకంగా మండలపరిషత్ అభివృద్ధి అధికారి రాజు, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ పర్యవేక్షణలో ముమ్మరంగా సర్వే కంప్యూటరీకరణ పనులు కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో మండల కంప్యూటర్ ఆపరేటర్లు దశరథ్,రఘు కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి



తొర్రూరు,నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య)ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం తొర్రూరు పిఏసిఎస్ సెంటర్ ను స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్ తో కలిసి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న వరి ధాన్యానికి గ్రేట్-ఏ క్వింటాకు రూ.2320 తోపాటు మద్దతు రూ. 500 రూపాయలను అందిస్తుందన్నారు. గ్రేడ్- బి వరి ధాన్యానికి రూ.2300 రూపాయలను అందిస్తుందన్నారు. రైతులు దళారులకు దాన్యాన్ని అమ్మి మోసపోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఎస్.నిరంజన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,సొంటి రెడ్డి సంధ్యారాణి,సామ రామూర్తి, మార్కెట్ సూపర్వైజర్ రమేష్, సెంటర్ ఇన్చార్జి ప్రవీణ్,కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి,ధర్మారపు మహేందర్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి,మార్కెట్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మోటార్ల దొంగలముఠా అరెస్ట్

### 21మోటర్లుస్వాధీనంచేసుకున్న పోలీసులు



డోర్నకల్ నవంబర్ 22: మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ తో పాటు ఖమ్మం జిల్లాలోని వివిధ వ్యవసాయ బావుల వద్ద ఉన్న విద్యుత్ మోటార్లను అపహరించే దొంగల ముఠాను పట్టుకున్నామని డోర్నకల్ పోలీసులు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పి తిరుపతి రావు,సీఐ రాజేష్ నాయక్, ఎస్సై వంశీ,గడ్డం ఉమ లతో వివరాలు వెల్లడించారు.ఖమ్మం జిల్లా చింతకాని మండలం బస్వాపురం గ్రామానికి చెందిన కట్ట విజయ్ అర్బన్ మండలం ఆలిపురం గ్రామానికి చెందిన వేల్పుల దినేష్,బయ్యారం మండలం ఇర్సులాపురం గ్రామానికి చెందిన పగిడిపల్లి మహేష్, డోర్నకల్ మండలం తొడెళ్లగూడెం గ్రామానికి చెందిన పిప్పళ్ళ జగన్,ములుగు జిల్లా రామన్నగూడెం గ్రామానికి చెందిన ఉపేందర్,బోక్కల గడ్డకు చెందిన భరత్ కుమార్ ముఠాగా ఏర్పడి రైతుల వ్యవసాయ భావుల నుండి విద్యుత్ మోటర్లు అపహరిస్తున్నారని తెలిపారు. వీటిని ఖమ్మం జిల్లా హనుమాన్ నగర్ నివాసముంటున్న షేక్ అహ్మద్ సాహెబ్ అనే పాత ఇనుము వ్యాపారికి విక్రయించి సోమ్ము చేసుకుంటున్నారని ఇదిలా ఉండగా డోర్నకల్ మండలం ముల్కలపల్లి శివారు చెట్లపొదుల్లో దాచిన మోటర్లను నెంబర్ లేని ఆటోలో తీసుకెళ్లే క్రమంలో ఉదయం పోలీసులు జరిపే వాహనాల తనిఖీలు పట్టుబడ్డారన్నారు. వీరి వద్ద నుండి డోర్నకల్ మండలంలో అపహరించిన 5 మోటర్లు,చిన్నగూడురు మండలం నుండి 3మోటర్లు,ఖమ్మం జిల్లా రూరల్ మండలం నుండి 6మోటర్లు,చింతకాని మండలంలో 7మోటర్ల మొత్తం 21 మోటర్లు దొంగలించినట్లు నిందితులు తెలిపారని వివరించారు. నేరానికి పాల్పడిన వట్టకూటి సాయికిరణ్,షేక్ హామద్ సాహెబ్ పరారీలో ఉన్నారని త్వరలో వారిని పట్టుకుంటామని డిఎస్పీ తెలిపారు.

# ప్రభుత్వ పథకాలపై సారథి కళాకారుల విస్తృత ప్రచారం



కురవి నవంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య):ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో శుక్రవారం కురవి మండలం తిరుమలాపురం, మోదుగుల గూడెం,ఉప్పరిగూడెం,కాంపల్లి,సీరోల్ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాలపై గిద్దె రాంనర్సయ్య, బండ వెంకన్న, మెరుగు రవీందర్ గౌడ్, నేతృత్వంలో సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

## దివంగత మాజీ జడ్పీ చైర్మన్, జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డికి నివాళులు

### ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని సంపత్ రెడ్డి విగ్రహావిష్కరణ

### ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన నేత సంపత్ రెడ్డి

### - బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రెడ్డి



దేవరుప్పుల నవంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య):జనగామ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు దివంగత పాగాల సంపత్ రెడ్డి ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం చిల్పూర్ మండలంలోని తమ స్వగ్రామం రాజవరంలో ఏర్పాటు చేసిన సంపత్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో హాజరై నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకొని కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమం, బీఆర్ఎస్కు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా, జడ్పీ చైర్మన్గా ప్రజల సంక్షేమం కోసం పాటు పడిన నేత సంపత్ రెడ్డి అని అన్నారు. అనతికాలంలోనే ఆయన అకాల మరణం జనగామ జిల్లా ప్రజలతో పాటు బీఆర్ఎస్కు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య జీసీసీ మాజీ చైర్మన్ గాంధీ నాయక్ తదితరులు ఉన్నారు.

# కారుపోతుల నర్సయ్య బీజేపీ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి





### పార్థివదేహానికి నివాళులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోసిన బీజేపీ నాయకులు



దేవరుప్పుల నవంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని చౌడూరు గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కారుపోతుల నర్సయ్య గుండెపోటుతో మరణించగా శుక్రవారం వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి నర్సయ్య అంతిమ వీడ్కోలు యాత్రలో పాల్గొని పాడె మోసిన భారతీయ జనతా పార్టీ నాయకులు. కారుపోతుల నర్సయ్య బీజేపీ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకుని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని భారతీయ జనతా పార్టీ దేవరుప్పుల మండల శాఖ తరపున బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు కాసాని సత్యనారాయణ యాదవ్ పెద్దగొని రాజు గుంటి అజయ్ తిరుపతి నాయక్ భాగల నవీన్ రెడ్డి ఇనుముల యాకయ్య కారుపోతుల అశోక్ కారుపోతుల సందీప్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రక్షణకు న్యాయ నిధి ఏర్పాటు చేయాలి




### ఎన్‌యూజే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని

### పత్రిక,మీడియా రంగాన్ని ఆదుకోవడాని ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

వరంగల్ ప్రతినిధి నవంబర్22 మేజర్ న్యూస్(సూర్య)విధి నిర్వహణ లో జర్నలిస్టుల పై అక్రమ కేసులు విరివిగా నమోదు అవుతున్న నేపథ్యంలో కేసుల నుంచి రక్షణకు ప్రత్యేక న్యాయ నిధి ఏర్పాటు చేసి జర్నలిస్టులను ఆదుకోవాలని ఎన్‌యూజే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు,తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఫౌండర్ పురుషోత్తం నారగౌని డిమాండ్ చేశారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ పెద్దపల్లి జిల్లా జర్నలిస్టుల కమిటీ సమావేశాన్ని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల రక్షణ కోసం జర్నలిస్టు రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు పరచాలని అన్నారు. జర్నలిస్టులపై దాడులు, వేధింపులు,తప్పుడు కేసుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే చట్టం తీసుకురావాలని కోరారు.ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, భూపాలపల్లి నాయకులు గట్టు రవీందర్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్న పత్రికలను తక్షణమే గుర్తించి, వాటిని ఎమ్పానెల్‌మెంట్‌లో చేర్చాలని కోరారు.సంక్షేమ పథకాలలో యూనియన్ల జోక్యం లేకుండా చూడాలి అన్నారు.జర్నలిస్టుల సంక్షేమ పథకాలు నేరుగా అమలు చేయాలని, యూనియన్ల జోక్యం లేకుండా వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.మీడియా రంగానికి ప్రత్యేక పాలసీ రూపొందించి,జర్నలిస్టుల భద్రత, పత్రికా స్వేచ్ఛకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు.మీడియా ఉద్యోగుల సంక్షేమం జర్నలిస్టుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన బీమా,పెన్షన్, మరియు ఇతర ఆర్థిక సహాయ కార్యక్రమాలను విస్తరించాలని ప్రధాన అంశాలను డిమాండ్ చేశారు. అనంతరం నూతన జిల్లా కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.

# పెద్ద మంగ్య తండాలో ఫార్మేషన్ రోడ్డు పనులకు శంకుస్థాపన



తొర్రూరు నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు మండలంలోని పెద్ద మంగ్య తండా గ్రామపంచాయతీలో ఎస్ డిఎఫ్ నుండి మంజూరైన రూ.5లక్షల నిధులతో ఫార్మేషన్ రోడ్డు పనులకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతాయన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మండలంలోని పలు గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నట్టు తెలిపారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, వెలికట్ట మాజీ సర్పంచ్ జాటోత్ మంగ్యా నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జటోత్ సంతోష్ నాయక్,నాయకులు జాటోత్ రాంలాల్ నాయక్, జె.శీను, నంద, వీరన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ను సన్మానించిన మండల పరిషత్ ఉద్యోగ బృందం





పరకాల రూరల్ నవంబర్ 22 మేజర్ న్యూస్: పరకాల మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి ఆంజనేయులు గెజిటెడ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శుభ సందర్భంగా శుక్రవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ ఉద్యోగ బృందం శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ ఉద్యోగ బృందానికి ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ శైలశ్రీ.ఏపీవో ఇందిర .ఈసీ రజినీకాంత్. టెక్నికల్ అసిస్టెంట్స్. సుమలత.నాగరాజు. మరియు 10 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీకంప్యూటర్ ఆపరేటర్స్ మొగిలి.శ్రీకాంత్.ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షురాలు గడ్డం కోమల.మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు సిలువేరు బాబు.జంగిలి సుమన్.తిక్క రమేష్.పల్లెబోయిన చిరంజీవి. కీర్తి రమేష్ ఇనగాల మురళి. గడ్డం విజయ్. పాలకుర్తి శ్రీకాంత్. వివేక్.తదితరులు పాల్గొన్నారు..

# జడ్పీ చైర్మన్ గా మంచి గుర్తింపు పొందిన పాగాల సంపత్ రెడ్డి

### సంపత్ రెడ్డి ప్రథమ వర్ధంతి, విగ్రహావిష్కరణలో పాల్గొని నివాళులు

### - బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి



దేవరుప్పుల నవంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య):బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా మాజీ అధ్యక్షులు, జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారులు స్వర్గీయులు పాగాల సంపత్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన సొంత గ్రామం చిల్పూర్ మండలంలోని రాజవరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సంపత్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం సంతాప సభలో పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించిన మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరిచయం అవసరం లేని వ్యక్తి సంపత్ రెడ్డి అని కొనియాడారు. జనగామ జిల్లా జడ్పీ చైర్మన్ గా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకొని నిజాయితీగా పని చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆయన మన మధ్య భౌతికంగా లేకపోయినా ఆయన జ్ఞాపకాలు ఆయనతో అనుభవ సంబంధాలు ఎల్లప్పుడూ మరువలేనివని అన్నారు. సంపత్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లప్పుడూ అండగా ఉండి వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పాత్రికేయ మిత్రులు కిషన్ మూర్తి వేణు తదితరులు ఉన్నారు.

## ఓటర్ జాబితా సవరణ స్పెషల్ క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలి

**ప్రతి పౌరుడు ఓటరు నమోదును ఓటర్ జాబితాలో పరిశీలించుకోవాలి**

**శని ఆది వారాలు పోలింగ్ బూత్ లలో అందుబాటులో పోలింగ్ అధికారులు**

**ఈఅవకాశం సద్వినియోగం చేసుకోవాలి.. ఆర్డీవో డాక్టర్ నారాయణ**



పరకాల, నవంబర్ 22 ,మేజర్ న్యూస్: 23 శనివారం 24 ఆదివారం ఓటర్ జాబితా స్పెషల్ క్యాంపులు పోలింగ్ బూత్ వద్ద ఏర్పాటు చేయడం జరుగుచున్నది కావున ఈ సువర్ణ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ప్రతి పౌరుడు ఓటర్ నమోదును ఓటర్ జాబితాలో పరిశీలించుకోవాలని పరకాల రెవిన్యూ డివిజన్ అధికారి డాక్టర్ నారాయణ పత్రికా ముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారత ఎన్నికల సంఘం వారు దివి: 2025 జనవరి1 అర్హత గల ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ గురించి జారీ చేసిన షెడ్యూల్ లో భాగంగా ఈనెల 23. తేదీ మరియు 24 తేదీ స్పెషల్ కాంపేన్ డే నిర్వహించడం జరుగుతుంది. కావున బూత్ లెవల్ అధికారులు సంబందిత పోలింగ్ కేంద్రములలో ముసాయిదా ఓటరు జాబితా మరియు సంబంధిత ఫారములతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకుఅందుబాటులో వుంటారు. ప్రతి పౌరులు తమ ఓటరు నమోదును ఓటరు జాబితా పరిశీలించుకొని మరియు ఫారం 6 ద్వారా దివి:01.01.2025 నాటికి (18) సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొవాలి. ఆన్లైన్ లో నమోదు చేసుకొనుటకు చివరి తేది 28-11-2024 , ఆన్లైన్ నమోదుకు https://voters.eci.gov.in/ మరియు మొబైల్ యాప్ ఉపయోగించుకోవాలని. ఇట్టి అవకాశమును సద్వినియోగము చేసుకొగలరని ఓటర్ మహాశయులను ఆర్డిఓ నారాయణ కోరారు.

## సారయ్య పార్థివ దేహానికి ఘన నివాళులు

**టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి**



పరకాల రూరల్ నవంబర్ 22 మేజర్ న్యూస్ :నడికుడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన అల్లే పెద్దసారయ్య అకాల మరణం చెందగా శుక్రవారం టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను సారయ్య మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ నడికుడ కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మన హాల్ రావు. మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్ణం తిరుపతిరెడ్డి.పాడి ప్రతాపరెడ్డి. మరియు నాయకులు మడికొండ శ్రీనివాస్. మాజీ సర్పంచులు లింగయ్య.సమ్మయ్య.మల్లేశం గౌడ్.మాజీ ఎంపిటిసి కొయ్యడ నాగరాజు.మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి.ముదిరాజ్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ.. సిఐ క్రాంతి కుమార్





పరకాల రూరల్ నవంబర్ 22 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల సిఐ క్రాంతి కుమార్ అకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్ నిర్వాహకులను ధాన్యం కొనుగోలు పై మరియు ధాన్యం ఎగుమతుల దిగుమతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు గన్ని సంచులు ఇవ్వడంలో సెంటర్ నిర్వాహకులు రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని అన్నదాతలకు అందుబాటులో కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి , ఏ ఈ ఓ కాటమ్ రాజు, పైడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనిగంటి నరేష్ మరియు రైతులు నారాయణ రెడ్డి, పింగలి పాల్ రెడ్డి, గౌరు రాజిరెడ్డి,మాజి ఉపసర్పంచ్ మాచవేన రాజు, బక్కయ్య, సెంటర్ నిర్వాహకులు అమ్మరాజు అల్లె కుమార్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలి



**టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు బహుమతుల ప్రధానం**

**పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు**

పరకాల రూరల్ నవంబర్ 22 మేజర్ న్యూస్:పరకాల నడికుడ మండలాల పరిధిలోని విద్యార్థులకు పరకాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాణ వేదిక ఏర్పాటు చేయడం జరిగింది. ఇటీవల చెకుముకి టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు .మండల పంచాయతీ అధికారి భాస్కర్.హాజరయ్యారు . గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మూఢ నమ్మకాలతో సమాజంలో ఎన్నో అకృత్యాలు జరుగు తున్నాయని వాటిని నిర్మూలన కోసం విద్యార్థులు శాస్త్రీయ కోణంలో ఆలోచించాలని తగు సూచనలు ఇచ్చారు. రెండు మండలాల పరిధిలోని ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం బాలికల ఉన్నత పాఠశాల పరకాల, బాలుర తెలుగు మీడియం పరకాల, శారదా విద్యాలయం పరకాల, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పరకాల నడికుడ మండలం రాయపర్తి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కౌకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం టీంలు జిల్లా స్థాయిలో పాల్గొనడానికి ఎంపిక అయ్యారని కన్వీనర్ మేరుగు ప్రసన్న తెలిపారు.

ఈకార్యక్రమంలో పరకాల మండల నోడల్ అధికారి మరియు జడ్.పి.యస్.యస్ నాగారం ప్రధానోపాధ్యాయులు. సాంబయ్య, జడ్.పి.యస్.యస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, జెడ్పి ఎస్ ఎస్ .బాలుర ప్రధానోపాధ్యాయులు సురేందర్, రాయపర్తి ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి.మండల కన్వీనర్ మేరుగు ప్రసన్న.వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు రాజారాం .వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు..

# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న బిజెపి ప్రభుత్వం



**రైతు సంఘం జిల్లా కార్యదర్శిమేక వీరన్న**

నెల్లికుదురు డిసెంబర్ 22 మేజర్ న్యూస్(సూర్య) కేంద్ర ప్రభుత్వంప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శిమేక వీరన్న అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లోసిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు అధ్యక్షతనఏర్పాటు చేసిన సమావేశానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరన్న హాజరై మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నరైతు వ్యతిరేక చట్టాలనురద్దు పరచాలని,ప్రజా వ్యతిరేక నల్ల చట్టాలనుఅమలు చేయాలని కేంద్రంలోపరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు.రోజురోజుకు ధరలు పెంచుతూ కార్పొరేట్ సంస్థలఅభివృద్ధికి ప్రజాధనాన్ని దోచిపెడుతున్నారని అన్నారు.బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగానవంబర్ 26నఢిల్లీలో జరిగేరైతుల ధర్నాకు సంఘీభావంగా మహబూబాబాద్ లోని స్థానికవ్యవసాయ మార్కెట్ వద్దనుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగాజరగబోయే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బిజెపి మతోన్మాదవిధానాన్ని మత కలహాలను రెచ్చగొడుతూరోజు రోజుకి ప్రజలను ఆర్థికంగాసామాజికంగానలుపుతూ పరిపాలిస్తుందని అన్నారు.రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుఆలకుంట్ల సాయిలు,జిల్లా రైతు సంఘం నాయకులుపెరుమాండ్ల బాబు గౌడ్,రేసన పల్లి నవీన్,చిర్ర సత్యనారాయణ,బిక్షపతి,ఇరుగు అనిల్ తదితరులు పాల్గొన్నారు

# కార్తీక మాస వన భోజన మహోత్సవంలో కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలరావు





ధర్మసాగర్ నవంబర్ 22 (మేజర్ న్యూస్) కార్తీక మాస వన భోజన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హరకర వేణుగోపాలరావు పాల్గొన్నారు. ధర్మసాగర్ మండలం కేశనగర్, క్యాతం పల్లి గ్రామ శివారులోని ఓశ దీశ్వర మానసా దేవి సహిత నవనాగ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో కరణం బ్రాహ్మణ సంఘం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండారు ప్రసాద్ రావు, రాష్ట్ర కన్వీనర్ జీవీఎల్ నరసింహారావుల సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలరావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయన నవ నాగుల దేవతమూర్తులను సందర్శించుకుని పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. బ్రాహ్మలు వేదమంత్రాలు చదువుతుండగా ఆయన శివయ్యను పూజించారు. ప్రభుత్వ సలహాదారు వెంట బ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులతోపాటు ఖమ్మం, కరీంనగర్ జిల్లాలకు సంబంధించిన బ్రాహ్మలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు, భక్తులు దేవాలయానికి ప్రధాన రహదారి రెండు కిలోమీటర్ల రోడ్డు వేయించాల్సిందిగా కోరారు. అభివృద్ధి విషయంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య , జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి అభివృద్ధి పనులు చేపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. డిసెంబర్ 6వ తేదీ న రామకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ, ఏడవ తేదీన సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా అష్టోత్తర కటాభిషేకం, లక్ష పుష్పార్చన అశ్లేష బలి సుబ్రహ్మణ్య మూల మంత్ర హెూమము వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహింపబడుతుందని ఎందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని స్థానిక ఆలయ చైర్మన్ పవన్ శర్మ కోరారు.ఈ కార్యక్రమంలో ముత్తిరెడ్డి అమరేందర్ రెడ్డి పిన్నపురెడ్డి విప్లవ రెడ్డి, గోదెల రాజిరెడ్డి, క్యాతంపల్లి మాజీ సర్పంచ్ అవనిజ రెడ్డి, ధర్మసాగర్ ఎమ్మార్వో జీ సాదానందం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్, హైకోర్టు న్యాయవాది బి అనురాధ, కరీంనగర్ సంబంధించిన ప్రజాప్రతినిదులు కవిత, కల్వకోట సవిత, రవీందర్రావు, నాగేశ్వరరావు ,ప్రేమ్చందర్రావు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 50 కేజీల బియ్యం అందజేత



మరిపెడ,నవంబర్ 22,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ పట్టణంలోని సీతారంపురం కాలనీలోని 3వ వార్డుకు చెందిన సోమారపు సామ్రాజ్యం ఇటీవల మృతి చెందింది.సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబాన్ని గురువారం పరామర్శించారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ ఆదేశాల మేరకు తమ వంతు సహాయకర్ధంగా 50 కేజీల బియ్యం,నిత్యావసర సరుకుల ను అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,కాంగ్రెస్ నాయకులు షేక్ అఫ్జల్,బోరా గంగయ్య,బల్లెం రవి,భయ్యా లింగయ్య,అనంతగిరి రవి,గడ్డం మల్సుర్,తగురు శీను,గోరే,అప్సర్,సర్వర్ జనక ముత్తయ్య గంగుల వెంకటేష్ ప్రమోద్ లెజెండ్ పరశు రాములు,హన్మకొండ రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ఆన్లైన్ చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు ప్రారంభించిన ఎంపీడీవో బి వేణుమాధవ్



పెద్ద వంగర నవంబర్ 22,మేజర్ న్యూస్ పెద్ద వంగర మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ లో సుమారు 25 కంప్యూటర్లతో ప్రజాపాలన దరఖాస్తుల్ని వేగవంతంగా ఎంటర్ చేపిస్తున్నారు ఎలాంటి సాంకేతిక ఇబ్బందులకు లేకుండా ఎంపీడీవో బి వేణు మాధవ్ తగిన చర్యలు తీసుకొని పకడ్బందీగా ఏర్పాటు చేసినారు ఇట్టి కార్యక్రమంలో పెద్ద వంగర మండలం ఎంపీడీవో గ్రామ కార్యదర్శులు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు

# దంతాలపల్లిలో ఏటీఎమ్ వినియోగదారుల ఇబ్బందులు

## -యూనియన్ బ్యాంక్ అధికారులు పట్టించుకోని వైనం

దంతాలపల్లి,నవంబర్ 22(సూర్య మేజర్ న్యూస్) : దంతాలపల్లి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ముందు ఏర్పాటుచేసిన ఏటీఎం నిర్వహణ సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.మండల కేంద్రంలో చిరు వ్యాపారులు,ఆటోడ్రైవర్లు,కార్మికులు ఎక్కువ సంఖ్యలో ఉంటారు. డబ్బులు డ్రా చేయడానికి ఏటీఎం వద్దకు వెళ్తే మూసి ఉంటుందని, ఏటీఎం ఎప్పుడు తీస్తారో... ఎప్పుడు మూస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ స్పందించి ఏటీఎం నిర్వహణ సరిగా ఉండేటట్లు చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.



## దేవునూర్ గుట్టలను సందర్శించిన ఏడి శ్రీనివాస్

### నేటినుండి యధావిధిగా

### రెవెన్యూ ఫారెస్ట్ అధికారులచే సర్వే







ధర్మసాగర్ నవంబర్ 22 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండలం దేవునూరు ముప్పారం గ్రామాల్లోని ఇనుపరాథిగట్లను సర్వే డిపార్ట్మెంట్ ఏడి శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. ఆయన 213, 214, సర్వేనెంబర్ లో గతంలో చేసిన సర్వేలను ఎలా ఉన్నాయి అనే విషయాలను బాధితులను అడిగి తెలుసుకోవడంతో పాటు ఫారెస్ట్ అధికారులు వేసిన ట్రెంచ్ ను పరిశీలించారు. దేవనూరు, ముప్పారం గ్రామాల్లోని రైతులకు చెందిన భూములపై ఆయన సర్వే సురేందర్ ను అడిగి తెలుసుకున్నారు. వేయలేరు శివారులోని ఎర్రబెల్లి గ్రామంలో సైతం ఆయన సందర్శించి స్థానిక సర్వేయర్ కవిత రాని ని భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో చేసిన సర్వేలతోపాటు ఫారెస్ట్ , రెవెన్యూ అధికారులు గతంలో నిర్ణయించుకున్న సరిహద్దులను వారు పరిశీలించారు. ఫారెస్ట్ అధికారులు వేసిన ట్రెంచ్ పొడవు వెడల్పుల తో పాటు సరిహద్దులను సైతం ఆయన పరిశీలించి రేపటి నుండి యధావిధిగా సర్వే కొనసాగుతుందని తెలియజేశారు. శనివారం నుండి యధావిధిగా రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు ఉమ్మడిగా సర్వే నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు సురేందర్, కవిత రాణి, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మోహన్, బీట్ ఆఫీసర్ రతన్ లాల్ తదితరులు పాల్గొన్నారు

## డేటా ఎంట్రీని పక్కాగా చేయాలి

### ఎంపీడీవో వివేక్ రామ్



దంతాలపల్లి,నవంబర్ 22 (సూర్య మేజర్ న్యూస్): సమగ్ర కుటుంబ సర్వే ఫారంలోని వివరాలు అతి ముఖ్యమైనవి అని, వాటన్నింటినీ డేటా ఎంట్రీ పక్కాగా నమోదు చేయాలని ఎంపీడీవో వివేక్ రామ్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో సేకరించిన వివరాలు సాఫ్ట్ వేర్ లో నమోదు చేసేందుకు ఆపరేటర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. చిన్న పొరపాట్లకు కూడా తావివ్వకుండా ప్రణాళిక ప్రకారం డేటా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ అప్సర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క తానులో రెండు ముక్కలు బిజెపి-టిఆర్ఎస్ పార్టీలు



## త్వరలోవరంగల్ కు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్

ధర్మసాగర్ నవంబర్ 22 (మేజర్ న్యూస్) ఒకే తానులో రెండు ముక్కలుగా బిజెపి, టిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హరకర వేణుగోపాలరావు అన్నారు. ధర్మసాగర్ మండలం కేతం పల్లి శివారులోని దేవాలయంలో ప్రత్యేక ఆహ్వానిథులు గా వచ్చిన సందర్భంగా శు క్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణాను కెసిఆర్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆయన విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అప్పులపై రోజుకు 500 కోట్ల రూపాయల వడ్డీ లు చెల్లిస్తున్నారని ఆయన ఆవేదనపడ్డారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరం పై దృష్టి సారించి అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకై కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వరంగల్ కు, రామగుండంకు త్వరలో 2 ఎయిర్ పోర్ట్ లు రానున్నాయని ఆయన వెల్లడించారు. వరంగల్ జిల్లా కేంద్రంలో ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేసి సాధించుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారంటీలపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని 10 నెలల్లోనే అన్నీ జరగాలని కోరుకోవడం సహజమే కానీ వాటి పూర్తి చేయడం ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆరు గ్యారంటీల అమలు తప్పనిసరిగా చేసి తీరుతామని ఆయన తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై అనేక కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెను తిరగదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉచిత బస్సు ప్రయాణంతో పాటు గృహజ్యోతి 500 సిలిండర్ పంపిణీ పథకం ,రైతు రుణమాఫీలు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలపై టిఆర్ఎస్, బిజెపికి సంబంధించిన నాయకులు అవాకులు చవాకులు పేలు తున్నారని ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. శివకేశవుల ఆశీస్సులతో వరంగల్ ప్రాంతాన్ని మరిమరి సందర్శించడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన ఉద్ఘటించారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రోజుకు 500 కోట్ల మిత్తిలు చెల్లించే రాష్ట్రంగా కేసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దిగజార్చిందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అప్పులను కాంగ్రెస్ పై రుద్ది అభివృద్ధి పై అవాకుల చవాకులు పేలుతున్నారని అన్నారు. బిజెపి నేతలు, టిఆర్ఎస్ నేతలు వరంగల్ లో నిర్వహించిన సీఎం సభపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం ప్రెస్ మీట్ లు పెట్టడం సమంజసంగా లేదని ఆయన విమర్శించారు. విమర్శలు సద్విమర్శలుగా ఉండాలని కావాలని విమర్శించడం సరైంది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లాలని చూస్తే ఆకాశంపై ఉమ్మి వేసినట్లే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కరణం బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాంప్రసాదరావు, రాష్ట్ర కన్వీనర్ జేవియల్ నరసింహారావు, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాలో చెందిన కాంగ్రెస్ నాయకులు కరణం బ్రాహ్మణ సంఘం పాల్గొన్నారు.

# పెద్దల కోసం సర్వే లేనా మమ్మల్ని పట్టించుకునేది

## దేవునూర్ గుట్టల్లో మాకు ఇచ్చిన పట్టాల సంగతేంటి

### ఉన్నవారికో న్యాయం లేని వారు కొన్ని న్యాయమా

### కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక

### ఊడిపోయినట్టేనా

ధర్మసాగర్ నవంబర్ 22 (మేజర్ న్యూస్)బీ దేవునూర్ గుట్టలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు పెద్దల కోసమే పనిచేస్తున్నట్లుగా కనిపిస్తుందని అసైన్డ్ పట్టాలు కలిగిన రైతులు ఆరోపిస్తున్నారు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లేనా ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులంతా డబ్బున్న వారికే సపోర్ట్ చేస్తారా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అబ్బో మంకిరా పెద్దమనుషులు ఎక్కడ ఓ నిజం ఇంకా మాకు 1996లో అప్పటి ప్రభుత్వం రెండు ఎకరాలు చొప్పున 20 మందికి పట్టాలు ఇచ్చినప్పటికీ సర్వేయర్లు గాని అధికారులు గాని మా భూములు మాకు ఇప్పించేందుకు ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సర్వే చేస్తే మాకు నోటీసులు ఇచ్చి పిలిచారంటూ పెద్దలు మాత్రమే వెళ్తున్నారని మాకు ఉన్న భూములకు పట్టాలు ఇవ్వకుండా అడ్డుకుంటున్న వారు పెద్ద రైతులా, డబ్బున్నవారా ,రాజకీయ నాయకులా ఎవరైనా మాకు సమాధానం చెప్పండి అయ్యా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవనూరు గుట్టలను ఒకవైపు జాతీయ సంపద అంటూనే మరోవైపు ఏదేదో చెబుతూ మమ్మల్ని మభ్యపెడుతున్నారు తప్ప మాకు మాత్రం చేసింది శూన్యమే అని అంటున్నారు. 1989 జూలై 21న అసైన్మెంట్ కమిటీ రివ్యూ మీటింగ్ లో థాట్ రెడ్డి మాణిక్యమ్మ తదితరులచే మిగులు భూమిపై మాకు సీలింగ్ పట్టాలు ఇచ్చారని సర్వేనెంబర్ 531లో 20 మంది గాను 40 ఎకరాలను అప్పటి ఎమ్మార్వో ఆనాటి సర్పంచ్, ప్రజా ప్రతినిధులు అంతా సమావేశం నిర్వహించి మాకు పట్టాలు ఇచ్చారని నాటి నుండి నేటి వరకు మమ్మల్ని పట్టించుకునేవారు లేరని అంటున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న తొలి ఉప ముఖ్యమంత్రిగా ఉన్న డాక్టర్ తాటికొండ రాజయ్య గాని, ప్రస్తుతం ఉన్న



ఎమ్మెల్యే కడియం శ్రీహరి గాని, ఎంపీ కడియం కావ్య గాని మా భూములపై నేటి వరకు స్పందించకపోవడం ఆశ్చర్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేమంతా హరిజన గిరిజనుల మైనందుకే మమ్మల్ని పట్టించుకోవటం లేదా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టాలు పొందిన వారిలో వరుసగా బోడికల సుధాకర్, చిట్యాల లింగయ్య, చిట్యాల రామయ్య, ఏలియా ,చిట్యాల మొగిలి, చిట్యాల వీరయ్య, చిట్యాల రాజయ్య ,పొడిశెట్టి నరసయ్య, పోడిశెట్టి ఏసేపు, దొంగసరం ఎల్లయ్య, రసూల ఆగయ్య, పులివెందుల మల్లయ్య, రవీందర్, బూర మొగిలి ,జనగాని వెంకటయ్య, సాదుల బిక్షపతి, పొనగాల సాయిలు, మండల మల్లయ్య, నిన్నకారి బుచ్చయ్య ,వికారి ఉప్పలయ్య ల పేరు మీద తలా రెండు ఎకరాలు చొప్పున 40 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వాధికారులు పంచినట్లు తెలిపారు. వీరి భూములపై నేటి వరకు ప్రజాప్రతినిధి ఎవరు మాట్లాడకపోవడం ఆశ్చర్యంగా ఉందని, మా భూములు మాకు ఇప్పించే నాథుడే లేడా అంటూ వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దొంగే దొంగ అన్న చందంగా బిఆర్ఎస్ నాయకుల తీరు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్




తొర్రూరు నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) గత 10 ఏళ్ల బి ఆర్ ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలను ఆర్థికంగా రాజకీయంగా మోసం చేసిన బీఆర్ఎస్ కుహన నేతల్లారా మీరు చెప్పే మాయమాటలకు ఈ తెలంగాణ ప్రాంత ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరని సంగతి మర్చిపోవద్దు,ఈ విధానాల వల్లనే తెలంగాణ ప్రాంత ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పి పార్లమెంటు ఎన్నికల్లో బొందపెట్టిన మీ తీరు మారకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆనాడు మీ పాలనలో ఎస్సీ ఎస్టీ కనిపించలేదా మీకు అని ఆయనప్రశ్నించారు. మీ పాలనలో అన్ని వర్గాల ప్రజల్ని మోసగించిన నీచ చరిత్ర మీది అన్నారు. ధరణి పేరుతో వేలాది ఎకరాల భూములను కబ్జా చేసి ఆర్థిక దోపిడీకి పాల్పడ్డ చరిత్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులది అన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో నిష్పక్షపాతంగా పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ఏకైక లక్ష్యంగా, ఎలాంటి స్వార్థ రాజకీయాలకు తావు లేకుండా సేవా దృక్పథంతో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి బరిలో పోటీ చేసి గెలుపొందిన సమ్మక్క సారక్క వారసులు చాకలి ఐలమ్మ సాహసం కలిగిన వీర వనితలు యశస్విని రెడ్డి ఝాన్సి రెడ్డి అని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షతో పని చేస్తున్న నిస్వార్థ నాయకురాళ్లపై బురద జల్లాలని చూస్తే టిఆర్ఎస్ నాయకులకు రాజకీయ పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఇందిరమ్మ పాలనలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, తెలంగాణ ప్రజలు ఆకాంక్షించి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వడం జరిగిందని,వారి సందర్భంగా గుర్తు చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు రాష్ట్రంలో ఏ ఒక్కరి కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయకుండా,ప్రజలకు ప్రశ్నించే అధికారం లేకుండా చేసి నిరంకుశ పాలన కొనసాగించిన టిఆర్ఎస్ నాయకులు అధికారం పోయి 11 నెలలు గడవకముందే గుమ్మడికాయ దొంగలు ఎవర్రా అంటే జబ్బలు చరుచుకున్న తీరుగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సరికాదన్నారు. అటవీ ప్రాంతంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా గిరిజనులపై దాడులు చేసిన నీచ సంస్కృతి అన్నారు. ఇలాంటి వ్యక్తులే అవ్వకు బువ్వ పెట్టలేని వాడు చిన్నవకు బంగారు గాజులు చేపిస్తానన్న చందంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. టిఆర్ఎస్ నాయకుల్లారా కాంగ్రెస్ పార్టీ పైన గాని ఎమ్మెల్యే ఝాన్సీ రెడ్డి ల పైన తప్పుడు మాటలు కాంగ్రెస్ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం. మీ మాటల్లో ఏదైనా నిజం ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు మేము బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జాటోత్ రవి ధర్మారం మహేందర్ నడిగడ్డ సంపత్, మొగిలి, బానోత్ సాగర్ మధు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం







### అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, నవంబర్ 22 ,మేజర్ న్యూ సూర్య,దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లు అన్నారు. హనుమకొండ జే ఎన్ ఎస్ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల క్రీడా మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతులమీదుగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు అందరితోపాటు సమానమేనని, ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి రాకముందే స్వచ్ఛంద సంస్థలతో దివ్యాంగులకు అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. బ్యాటరీ సైకిల్స్, కృత్రిమ కాలు, చేతు అవయవాలు అంద జేశామన్నారు. చిన్నారుల్లో జన్యుపర లోపాలను అంగన్ వాడీ సెంటర్లలో ముందస్తుగానే గుర్తించాలన్నారు. వారికి ప్రత్యేకంగా స్పీచ్ థెరపీ, మానసిక వైద్య నిపుణుల ద్వారా చికిత్స అదిస్తే 80 శాతం వ్యాధి బారి నుండి బయటపడే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లలో 5శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు మహేందర్, దివ్యాంగ ప్యారా జెనరల్ సెక్రటరీ ప్రశాంత్, రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ఈసీ మెంబర్ ఇవి శ్రీనివాస్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకతీతంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చేయూత



### కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కుటుంబానికి చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ

### 50 కేజీల బియ్యం,నెలసరి నిత్యావసర వస్తువులు అందజేత

కేసముద్రం,నవంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఎస్కే.మహిముద్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం గోపా డివిజన్ అధ్యక్షులు, సమ్మె గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శుక్రవారం మృతుని భార్య గౌసియా,కుమారుడు సాదిక్, కూతురు రేష్మా లను పరామర్శించి మహిమూద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ నివాళులు అర్పించారు.అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున సమ్మయ్య గౌడ్ మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి మీకు అండగా మేమున్నాం అనే మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా కేసముద్రం విలేజ్ ముస్లింల కుల పెద్దమనిషి షేక్ యాకూబ్ పాషా మాట్లాడుతూ ఏ గ్రామం లోనైనా సరే పేద కుటుంబాలలో ఎవరైనా జరిగిపోయినట్లయితే వెంటనే స్పందించి వారి కుటుంబం లో ఒక సభ్యుడిగా వారి కష్ట సుఖాల్లో పాలుపంచు కుంటున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ వారిని యాకుబ్ పాషా తో పాటు అక్కడికి వచ్చిన ప్రతీ ఒక్కరు అభినందించారు.ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, తేజ,కొమ్ము రాహుల్,తుంపిల్ల వెంకన్న, గాజగోని వీరన్న, డొనికల రాజు, ఉట్కూరి రాజు,వల్లందాసు మహేష్,కీర్తి రజిని,నజీర్, మహమ్మద్, ప్రభాకర్,లక్ష్మి, ఉమా,ఎస్ కే యాకూబి, తహేరా,రాజమ్మ, దేవి, సవిత,భాగ్య,సోమక్క, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల నిబంధనలు బేఖాతరు కన్నెత్తి చూడని విద్యాశాఖ అధికారులు

**అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు లేరనే ఆరోపణలు ఎన్నో**
**శిధిలావస్థలో బాలయేసు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్**
**విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం**
**భయాందోళనలో తల్లిదండ్రులు**
**బాలయేసులో విద్యార్థులకు భద్రత కరువు**
**బాలయేసు స్కూల్ సమస్యలపై ఎంఈవో కళావతికి వినతి పత్రం అందజేత**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ**



దేవరుప్పుల నవంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య):ప్రైవేట్ పాఠశాలలు పీడించి ఫీజులు వసూలు చేసుకునే ఆసక్తి విద్యార్థుల భద్రత మీద లేకుండా పోయిందని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ అన్నారు. గురువారం దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బాలయేసు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు సంబంధించిన తొమ్మిది బస్సులకు గాను ఒక్క అటెండెంట్ కూడా లేరని పాఠశాల యజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఆ స్కూల్ బస్ కింద పడి రెండేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన జరిగిందని వెల్లడించారు. అందులో భాగంగానే శుక్రవారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి బాలయేసు పాఠశాలను శుక్రవారం సందర్శించి పాఠశాలలో ఉన్న సమస్యలను గూర్చి ఆరా తీశారు. బాలయేసు పాఠశాలలో ఉన్న సమస్యలపై మండల విద్యా అధికారి గుంటిపల్లి కళావతికి వివరించి వినతి పత్రాన్ని అందజేసి పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దాసగాని సుమ మాట్లాడుతూ ఒక బాలుడి నిండు ప్రాణాలను బలికొన్న బాలయేసు యజమాన్యంపై తక్షణమే విద్యాశాఖ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని, శిధిలావస్థలో ఉన్న పాఠశాల వల్ల విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని, తల్లిదండ్రులు ఏదైనా సమస్య ఉండి యజమాన్యాన్ని అడగడానికి వెళ్తే గేటు బయటే ఉంచి గెటవుట్ అని బెదిరింపులకు పాల్పడుతారని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులే లేరనే ఆరోపణలు ఉన్నాయని, విద్యార్థులకు వసతులు అంతంత మాత్రమేనని, ఇక పాఠశాల తీరు చూస్తే పైన పటారం లోన లోటారంలాగా ఉంటుందని, ఫీజులు వసూలు చేయడంలో అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేక మంది తమ పిల్లల చదువు కోసం ఎంత డబ్బు పెట్టడానికైనా వెనుకాడడం లేదని అదే ఎరగా చూసుకొని పాఠశాల యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తుందని ఎవరైనా అడిగితే వారితో గొడవకు దిగుతారని, పాఠశాల్లో నిర్వహించే కొన్ని రకాల ఈవెంట్స్ జాతీయ రహదారిపై నిర్వహించి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడమే కాకుండా విద్యార్థులకు భద్రత అనేది కరువైందని సంబంధిత అధికారులు కూడా పట్టించుకోరని, హంగు హార్భాటాలే తప్ప విద్యార్థుల చదువుపై శ్రద్ధ చూపరనే ఆరోపణలు అనేకం ఉన్నాయని, తక్షణమే విద్యాశాఖ ఉన్నత అధికారులు స్పందించి బాలయేసు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, ఇతర ప్రవేట్ పాఠశాలల్లో కూడా సరైన నిబంధనలు పాటించని పక్షంలో తగిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేని పక్షంలో విద్యార్థుల రక్షణ, అభ్యున్నతి కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు యాకన్న రాథోడ్ ఆర్య శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకిలో జిల్లా స్థాయికి ఎంపిక



కేసముద్రం,నవంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు చెకుముకిలో జిల్లా స్థాయి కి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.శుక్రవారం పాఠశాలలో జిల్లా స్థాయికి ఎంపికైన హర్సియా,ఓం సాయి,లోకేష్ లను ఘనంగా సన్మానించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికవ డమే కాకుండా జిల్లాలోనే పాఠశాలకు చెందిన విద్యార్థులు 33/40 మార్కులతో ప్రథమ స్థానంలో ఉండటం విశేషం అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను చెకుముకి పరీక్షకు సిద్ధం చేసిన సైన్సు ఉపాధ్యాయులు హఫీజ్ పాషా,సుభాష్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాంకర్స్ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీ వారితో సమీక్ష సమావేశం: ఏసిపి కిషోర్ కుమార్



పరకాల రూరల్ నవంబర్ 22 మేజర్ న్యూస్: ఇటీవల జరుగుతున్న బ్యాంకర్ల చోరీతో పరకాల పోలీస్ స్టేషన్ లో బ్యాంకర్లు మరియు గోల్డ్ ఫైనాన్స్ కంపెనీ మేనేజర్లతో సీఐ క్రాంతి కమార్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏసీపీ కిషోర్ కుమార్.ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల మరియు నడికుడ మండలంలోని బ్యాంకర్లు మరియు గోల్డ్ ఫైనాన్స్ కంపెనీ మేనేజర్లు ఇటీవల జరుగుతున్న చోరీలపై జాగ్రత్తలు తీసుకోవాలని సెక్యూరిటీ పెంచుకోవాలని తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు మరియు గోల్డ్ ఫైనాన్స్ మేనేజర్లు మరియు ఎస్ఐలు రమేష్.శివకృష్ణ .పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు